AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily

శుక్రవారం 13, జూన్ 2025 | సంపుటి : 15 సంచిక : 224 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

# అగ్నికి ఆహుతి 241 మంది మృతి



- టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం
- మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా





మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటు చేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదా బాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది.



## కూతురు కోసం లండన్ బయలుదేరిన రూపానీ

- అంతలోనే విమాన ప్రమాదంలో మృత్యువాత
- ఘటనపై సర్వత్రా దిగ్భ్రాంతి





## విమాన ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి

- కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌లతో ఆరా
- తక్షణం వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆదేశం

వార్త 2లో

## ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికి పైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



## నూనె శ్రీధర్‌కు 14 రోజుల రిమాండ్

చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు

వార్త 2లో

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీ జె.శంకరయ్యను నియమించింది.






## విమాన దుర్ఘటన మహా విషాదం

ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా
దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు
కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం
కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



## ప్రజా సొమ్మును దుబారా చేయడం వల్లే విచారణకు కేసీఆర్



చట్టానికి ఎవరూ అతీతులు కారని, ప్రజా సొమ్మును ఇష్టారీతిన ఖర్చు చేయడం వల్లే కమిషన్ ఎదుట మాజీ సీఎం కేసీఆర్ విచారణకు హాజరయ్యారని ఎమెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.

వార్త 2లో

## ఆనాడే వేరే పార్టీలోకి పోలేదు..

గోషామహల్ అక్షిత ప్రతినిధి :



బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొన్ని చానళ్లలో ఒక వార్త నడుస్తోందని, రాజాసింగ్ వేరే పార్టీలో వెళతారా.. వేరే పార్టీని తీసుకొని వస్తారా.. లేక వేరే పార్టీ పెడతారా అనే వార్తలు వస్తున్నాయని అన్నారు. దీనిపై స్పందించిన ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో తాను పార్టీ నుంచి సస్పెండ్ అయ్యాయని.. 14 నెలలు పార్టీకి దూరంగా ఉన్నానని అన్నారు. అప్పుడే తాను వేరే పార్టీలోకి పోలేదని.. వేరే పార్టీని తీసుకొని రాలేదని.. వేరే పార్టీ పెట్టలేదని రాజా సింగ్ చెప్పారు.

# నూనె శ్రీధర్‌కు 14 రోజుల రిమాండ్

## చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

నీటిపారుదల శాఖకు చెందిన కాళేశ్వరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ను రిమాండ్‌కు తరలించారు. మొత్తం 13 ప్రాంతాల్లో సోదాలు చేసిన ఏసీబీఅధికారులు.. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టిన కేసులో ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయనను గురువారం తెల్లవారుజామున చంచల్‌గూడా జైలుకు తరలించారు. కాగా ఆయన బ్యాంకు లాకర్లను ఓపెన్ చేయడానికి ఏసీబీ అధికారులు కస్టడీకి కోరనున్నారు. రూ. వందల కోట్లు– అక్రమాస్తులు కూడబెట్టినట్లు– ఇప్పటికే ఏసీబీ గుర్తించింది. కాగా నీటిపారుదల శాఖకు చెందిన అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. చొప్పదండి డివిజన్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా పనిచేస్తున్న నూనె శ్రీధర్‌ను ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆయన అక్రమాస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.100 కోట్లకు పైనే ఉంటు–ందని సమాచారం. శ్రీధర్‌తో పాటు– అతని బంధువులు, సన్నిహితులకు సంబంధించి.. హైదరాబాద్, కరీంనగర్, బెంగళూరులో 13 చోట్ల బుధవారం ఉదయం ఏకకాలంలో తనిఖీలు ప్రారంభించారు. కరీంనగర్‌లో శ్రీధర్‌ను అదుపులోకి తీసుకొని హైదరాబాద్ తరలించారు. బెంగళూరులో నాలుగు చోట్ల, హైదరాబాద్‌లో ఆరుచోట్ల ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. కరీంనగర్‌లోని కాళేశ్వరం ప్రాజెక్టు కార్యాలయంలోనూ తనిఖీలు నిర్వహించారు. శ్రీధర్ అక్రమార్జనకు సంబంధించి భారీగానే ఆస్తులను గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని కీలకమైన గాయత్రి పంప్‌హౌస్ బాధ్యతలను శ్రీధర్ చూసేవారని, అక్కడ ఏర్పాటు– చేసిన బాహుబలి మోటార్ల కొనుగోళ్లలో ఆయన కమిషన్లు తీసుకున్నారన్న ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండలంలో నిర్మించిన భారీ పంప్‌హౌస్ బాధ్యతలు కూడా శ్రీధర్ చూశారని తెలుస్తోంది.

# విమాన దుర్ఘటన మహా విషాదం

### ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా

### దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు

### కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



అహ్మదాబాద్, అక్షిత ప్రతినిధి :

అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు– చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు– తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగొనవలసి ఉందని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని



తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం అన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు.

# అగ్నికి ఆహుతి 241 మంది మృతి

### టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం

### విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం

### మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ

### ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా

గాంధీనగర్, అక్షిత ప్రతినిధి :

మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్‌ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787–8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ–171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాద విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు– పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు– చేసినట్లు– తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు– ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

## కూతురు కోసం లండన్ బయలుదేరిన రూపానీ

### అంతలోనే విమాన ప్రమాదంలో మృత్యువాత

### ఘటనపై సర్వత్రా దిగ్భ్రాంతి

అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ఈ జాబితాలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు, 7 పోర్చుగీస్, ఒకరు కెనడియన్, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. ఈ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని సైతం మరణించారు. మరోవైపు 50 మృతదేహాలను విమాన శకలాల నుంచి వెలికి తీశారు. సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరే అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఎయిర్ పోర్టు అధికారులు ప్రకటించారు. ఇంకోవైపు ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించారు. ఆయన కుమార్తె లండన్‌లో నివసిస్తుంది. ఈ నేపథ్యంలో ఆమె వద్దకు వెళ్లేందుకు ఆయన లండన్ ప్రయాణ మయ్యారు. ఇక ఆయన భార్య అంజలి రూపానీ లండన్‌లో ఉన్నారు. ఆమెను తీసుకు వచ్చేందుకు ఆయన లండన్ పయనమైనట్లు– విజయ్ రూపానీ కుటుంబ సభ్యులు వివరించారు. ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు– స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్ లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ–171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## విమాన ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి

### కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌లతో ఆరా

### తక్షణం వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆదేశం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు– ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ–171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి

### హుటాహుటిన అహ్మదాబాద్‌కు కేంద్రమంత్రి

విజయవాడ,

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిన నేపథ్యంలో పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు హుటాహుటిన అహ్మదాబాద్ బలయలుదేరారు. అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని హుటాహుటిన విజయవాడ నుంచి ఆయన బయల్దేరి వెళ్లారు. ఈ ఘటనపై డీజీసీఏ, ఎయిరిండియా, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కేంద్రమంత్రి సంప్రదింపులు జరుపుతున్నారు. అహ్మదాబాద్ దుర్ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని రామ్మోహన్‌నాయుడు అన్నారు. ప్రమాదంపై వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నట్లు– చెప్పారు. సహాయక బృందాలు ఇప్పటికే ఘటనాస్థలిలో ఉన్నట్లు తెలిపారు. అమరావతిలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు రామ్మోహన్ వచ్చారు.

## ప్రజా సొమ్మును దుబారా చేయడం వల్లే విచారణకు కేసీఆర్ హాజరు

ఎమెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :

చట్టానికి ఎవరూ అతీతులు కారని, ప్రజా సొమ్మును ఇష్టారీతిన ఖర్చు చేయడం వల్లే కమిషన్ ఎదుట మాజీ సీఎం కేసీఆర్ విచారణకు హాజరయ్యారని ఎమెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆయన హయాంలో రూ.లక్ష కోట్లు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, ఈ నేపథ్యంలో కేసీఆర్ విచారణకు హాజరైనందుకు కొందరు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోదండరాం పార్టీ జెండా ఎగురవేశారు. ప్రొఫెసర్ జయంశంకర్, అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తప్పు చేస్తేం చట్టం ముందు ఎవరైనా నిలబడి సమాధానం చెప్పాల్సిందేనన్నారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం కూలిపోయి, అప్పులు మాత్రం మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ ఎదుట కేసీఆర్ నిజాలు చెబితే బాగుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను వింటుందని, కేసీఆర్ పాలనలో అలాంటి అవకాశమే లేదన్నారు. రానున్న కాలంలో తెలంగాణ జనసమితిని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## పెంచికల్ దిన్నె గ్రామ రెవెన్యూ సదస్సు లో 113 దరఖాస్తులు.

నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలో మండల తాహసిల్దార్ సురిగి సైదులు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. భూ సమస్యలు ఉన్న రైతుల నుండి గ్రామంలో 113 దరఖాస్తులు స్వీకరించినట్టు తాసిల్దార్ సూరి సైదులు తెలిపారు. ఇ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మౌనిక , ఆర్ ఐ నరసయ్య , గ్రామ కార్యదర్శి శ్రీనివాసులు , మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం /అక్షిత బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 36 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేయగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మల్ ఖాన్ సివిల్ సప్లై శాఖలోకి బదిలీ. ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి నియామకమైనారు. అనుదీప్ నిన్నటి వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా పని చేశారు.

## విమనప్రమాదంపై పవన్ దిగ్భ్రాంతి

## సంతాపం తెలిపిన హరీష్ రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి.

అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఇది ఊహించలేని ఘటన అని, దేశమంతా బాధిత కుటుంబాలకు అండగా నిలబడాల్సిన సమయమని అన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కుప్పకూలిపోవడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులకు బలం చేకూరాలని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు పరిష్కారం

## కార్పొరేటర్ కవిత, ఎమ్మార్వో మహ్మద్ ఇక్బాల్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్ అన్నారు. దేశాయిపేట షాది ఖానా లో రెవెన్యూ సదస్సును కార్యక్రమానికి వరంగల్ మండల తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కవిత మాట్లాడుతూ భూముల్లో ఏవైనా సమస్యలు ఉంటే రెవెన్యూ పరంగా కొలతల్లో పాస్ పుస్తకాల్లో సమస్యలు ఏమైనా ఉత్పన్నమైతే వాటిని పరిష్కరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకం భూమి సమస్యలు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. వరంగల్ మండల తహసిల్దార్ మహ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ ప్రజలు భూ సమస్యల మీద కార్యాలయాల చుట్టు తిరుగుతున్న క్రమంలో అధికారులు ఒక్కోసారి అందుబాటులో లేకపోవడం వాళ్ళు వెనుక తీరడం జరిగేదని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న భూభారతి చట్టం ద్వారా సమస్యలు ఉన్నచోటకే అధికారులు వెళ్లి గ్రామ సభలు నిర్వహించి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలు పరిష్కరించడం సమస్య ఎదుర్కొంటున్న వారికి ఇదొక మంచి అవకాశం అని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొనగా, బాధితులు దరఖాస్తులు సమర్పించుకున్నారు.

# బిసి లకు దక్కని సామాజిక న్యాయం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

సామాజిక న్యాయం చాటున తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తుందని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అభిప్రాయపడినారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలకు మంత్రివర్గంలో మూడు మంత్రి పదవులు మాత్రమే (20 శాతం) కేటాయించటం అవి కూడా ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించినారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకి నాలుగు మంత్రి పదవులు కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు మంత్రి పదవులు మాత్రమే కేటాయించటం సామాజిక న్యాయమేనా అని ప్రశ్నించినారు. బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు ప్రతిపాదించి బిల్లు పెట్టి శాసనసభ ఆమోదంతో కేంద్రానికి పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు ప్రకారంగా మంత్రివర్గంలో ఏడు మంత్రి పదవులను ఎందుకు కేటాయించలేదని ఇవ్వకుండా ఏ చట్టాల అడ్డుపడ్డాయో చెప్పాలని డిమాండ్ చేసినారు. తప్పులతడక లాంటి కుల గణన, బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా మోసం చేయటం, హామీ ఇచ్చి శాసనసభ ఎన్నికలలో సీట్లు కేటాయించకపోవడం, పూలే విదేశీ విద్యా జ్యోతి పథకంలో లబ్ధిదారుల సంఖ్యను పెంచకపోవడం, సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవటం సామాజిక న్యాయమా సామాజిక మోసమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి విషయంలో బీసీలను మభ్యపెడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్ ఎర్రబోజు రమేష్ పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



## కె. నరసింహ ఎస్పీ

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ఈ విద్యా సంవత్సరం పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న సందర్భంగా ఈరోజు సూర్యాపేట పట్టణంలో గల నెంబర్.2 ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎస్పీ నరసింహ సందర్శించి విద్యార్థులకు స్వాగతం తెలుపుతూ వారితో మమేకమై మాట్లాడారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, మిఠాయిలు, పూలు అందించి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజాన్ని మంచి మార్గంలో నడిపే వృత్తి ఉపాధ్యాయ వృత్తి, తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలు, దేవుడు ప్రసాదించిన వరం ఉపాధ్యాయులు అన్నారు. బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది అన్నారు, ప్రతి ఒక్కరూ పాఠశాలకు వెళ్ళాలి, బాలల చదువులకు ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలి, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించబడినడి, 14 సం. రాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు అని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పోలీస్ టీమ్స్ పని చేస్తున్నాయి అన్నారు. బాలల చదువులను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలి, బాలలను బడికి పంపాలి అన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రతి బుధ రోజున పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహిస్తూ పౌరులు సన్మార్గంలో నడవాలని మంచిని బోధిస్తూ పోలీసుగా మేము కూడా ఉపాధ్యాయునీ వలె పని చేస్తున్నాము అన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సత్ప్రవర్తన పై అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపినారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవాలి, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలి, ప్రజలకు సేవలు అందించే విధంగా ఎదగాలి అన్నారు. చాలా సంత్సరాల క్రితం చదువుకోవడానికి సరియైన వసతులు లేవు ఇప్పుడు పరిస్తితి మారినది ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఉన్నతమైన నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో నైపుణ్యాలతో విద్యను బోధిస్తున్నారు అన్నారు. విద్యార్థులు మంచి పుస్తకం, మంచి స్నేహితున్ని ఎంచుకుంటే చాలా సాధించవచ్చు అన్నారు. నేను కూడా మారుమూల పల్లెటూరులో ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేశాను, ఈరోజు ఐ పి ఎస్ అధికారిగా మీ ముందుకు వచ్చాను అని ఎస్పీ తెలిపినారు, జిల్లా లో రాష్ట్రంలో ఉన్న ప్రముఖులు, విద్యావంతులు, అధికారులు చాలావరకు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి వచ్చినవారే అన్నారు. విజయం సాధించిన వారి జీవితాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ పాఠశాలలో చదివి ఈ సంవత్సరం 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుని ప్రతమ స్థానం విద్యార్థికి రూ.10,116/-, ద్వితీయ స్థానం విద్యార్థికి రూ.5116/- జిల్లా పోలీసు శాఖ తరపున బహుమతిగా ఇస్తాను అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సూర్యాపేట డివిజన్ డి ఎస్ పి ప్రసన్న కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం.ఉదయ శ్రీ, సీఐ రాజశేఖర్, ఎస్ ఐ ఏడుకొండలు, సాయిరాం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశయిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాల పంపిణీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గురువారం దేశాయిపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జూలూరు పద్మ, సామాజిక సేవకుడు డాక్టర్ పాలడుగుల సురేందర్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చక్రపాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని పౌష్టికాహారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని ప్రభుత్వ విద్య ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధిస్తారని ఈ సందర్భంగా దేశై పేటలోని ప్రజలందరూ తమ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తద్వారా అన్ని సౌకర్యాలు నాణ్యమైన విద్య మంచి ఉత్తీర్ణత శాతం ప్రభుత్వ విద్యలోనే లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగెల్లి సమ్మయ్య, ప్రభాకర్ వ్యాయామ ఉపాధ్యాయులు కన్నెబోయిన నిశాంత్ యాదవ్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల పాల్గొన్నారు.







# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలిద్దాం, బడి ఈడు పిల్లల్ని చదివిద్దాం

## సామాజిక సేవకుడు బెజ్జంకి ప్రభాకర్




**వరంగల్, అక్షిత బ్యూరో:**

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని సామాజిక సేవకుడు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. గురువారం నర్సంపేట పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో "ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం, జూన్-12" సందర్బంగా "స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్" ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల బాలబాలికలచే "బాల కార్మికుల వ్యతిరేక ర్యాలీ ని నిర్వహించారు. ఈ ర్యాలీ ని,స్వయం కృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొడెం కాంతారావు ఝుండా ఊపి ప్రారంభించినారు. అనంతరం ర్యాలీ లో విద్యార్థులు "బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలిద్దాం, బడి ఈడు పిల్లలు బడి లోనే ఉండాలి. పెద్దలు పని లో పిల్లలు బడి లో పనికెందుకు తొందర చదువుకో ముందర. బాల కార్మికులకు పని వద్దు బడే ముద్దు, బాల కార్మిక వ్యవస్థ దేశ ప్రగతి కి ఆటంకం, అందరూ చదవాలి అందరూ ఎదగాలి, బాల కార్మిక వ్యవస్థ ను వ్యతిరేకద్దాం" అని నినాదాలు ఇస్తూ ర్యాలీ ని కొనసాగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు,సంస్థ నిర్వాహకుడు ప్రభాకర్ మాట్లాడుతూ,బాల కార్మికులుగా స్వేచ్ఛను కోల్పోయి, దోపిడీ కి గురవుతూ, భవితను నాశనం చేసుకుంటున్న చిన్నారులను సంరక్షించే బాధ్యత మనందరిదీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గోకా రామస్వామి,కోట డేవిడ్, వెంకటాచారి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్, అక్షిత బ్యూరో:**

జూన్ 14 శనివారం జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# వరుణుడి కరుణ కోసం కప్పలకు పెళ్లి

## వర్షాలు పడాలని కప్ప కాముడు ఆడిన గ్రామస్తులు

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :**

రైతులు పత్తి విత్తనాలు విత్తి పది రోజులు అవుతుంది ఇప్పటికే వేసిన విత్తనాలు మొలకెత్తగా ఎండిపోయాయి , వరుణుడి కరుణ కోసం గ్రామస్తులు కప్పలకు పెళ్లి చేశారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామంలో ఇప్పటికే వందల ఎకారాలలో పత్తి విత్తనాలు వేశారు. ఇప్పటికైనా వర్షాలు కురువాలని కోరుతూ రైతులు, గ్రామస్తులు కప్పలకు పెళ్లి చేసి తెల్లటి వస్త్రంలో పసుపు, కుంకుమ వేసి కప్పలను రోకలి బండకు కట్టి కప్ప కాముడు ఆడుతూ ఇంటింటికి తిరుగుతూ, కప్పలకు నీళ్లు పోస్తూ,రంగుల చల్లుకుంటూ ఊరేగించారు. అనంతరం బొడ్రాయికి మహిళలు నీళ్లు పోసి వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బండి కేతమ్మ, బండి పూలమ్మ, మరాఠీ పద్మ, బండి మంగమ్మ, మరాఠీ మమత,ఆసర్ల చిన్నులు, ఆసర్ల సోం మల్లమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# అంతర్జాతీయ యోగా దినోత్సవం లో అందరూ పాల్గొనాలి



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.అంతర్జాతీయ 11వ యోగ ఉత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్ను కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ గురువారం రాత్రి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డిఎంహెచ్వో తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజు యోగ, ధ్యానంతో మానసిక ప్రశాంతత ఆరోగ్యాన్నిమెరుగుపరచుకోవడంతోపాటు ఉల్లాసంగా ఉండవచ్చన్నారు. ఈ నెల 21వ తేదీన సూర్యాపేట కలెక్టరేట్.ఆవరణలోజరిగే అంతర్జాతీయ యోగాదినోత్సవకార్యక్రమానికి ప్రజలు జిల్లా అధికారులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో చంద్రశేఖర్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నునావత్ కుమార్ ,డాక్టర్ బిరామకృష్ణ ,డాక్టర్ విజయ సారథి, డాక్టర్ రాంప్రసాద్, యోగ శిక్షకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# విద్యార్థులు మెచ్చేలా

## సంపాదకీయం...

**ఆటపాటలతో సెలవులు 45 రోజులు గడిచిపోయాయి. ఈ రోజు బడిలోకి అడుగు పెట్టాం. నేడు పిల్లల కోసం తపన పడే గురువు కావాలి. పిల్లల మనసును హత్తుకునేలా అనురాగాన్ని బడిలో పంచే తల్లిదండ్రులు లాంటి వారు కావాలి. మనిషి ఎందుకు నిటారుగా నిలబడ్డాడో చెప్పే శాస్త్రవేత్త కావాలి. పాత విషయాలు వల్లించడం కాకుండా ఏరోజుకారోజు బోధనలో నూతనత్వం చూపించే జీవనది లాంటి ఉపాధ్యాయులు కావాలి. చిన్నారుల మనసుల్లో స్థానం సంపాదించేలా వుండాలి. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని తరగతి గదిలో చూపించగలిగే ఆవిష్కర్త కావాలి. ప్రశ్న, జిజ్ఞాస రేకెత్తించే పరిశోధకుడు కావాలి. "చేపలు పట్టి ఇవ్వడం కాదు, చేపలు ఎలా పట్టాలో నేర్పడం" అనేది చైనా విద్యా విధానంగా ఉంది. విద్య జీవించడానికి, మెరుగైన జీవితాన్ని సాగించడానికి తోడ్పాటును అందించాలని 1917లో అప్పటి యుఎస్ఎస్ఆర్ తన విద్యా విధానాన్ని అమలు చేసింది.**



అమెరికాతోపాటు చాలా పెట్టుబడిదారీ దేశాలలో ప్రాథమిక లేదా సెకండరీ విద్య మొత్తం ప్రభుత్వ రంగంలోనే నిర్వహిస్తున్నాయి. నెల్సన్ మండేలా చెప్పినట్లు "ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య". విద్యకు శోధక శక్తి విద్యార్థి. విద్యార్థి పరిపూర్ణ మానవుడిగా తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులకు ఉండాలి. ఈ కర్తవ్యాన్ని నిర్వహించడం కోసం ఉపాధ్యాయులు విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, భవిష్యత్తు తరాల వారిని ఆదర్శ మానవులుగా తయారు చేసే లక్ష్యంతో పని చేయడానికి ఉన్న ప్రతి చిన్న అవకాశాన్ని ఉపాధ్యాయులు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది.

### వృత్తి కాదు..బాధ్యత

మనలను చదివించడమే కాదు, మనకు ఉద్యోగాలు ఇచ్చి జీతభత్యాలు ఇస్తుంది కూడా ప్రజలే. వారి పిల్లలనే మనం భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతున్నాము. ఈ భావన మన గుండెల్లోకి ఎక్కితే, మనసు పొరల్లో హత్తుకొంటే%॰%"నేను నా వృత్తిని ప్రేమిస్తున్నాను%॰%నేనైతే ఈ లోకాన్ని ఇంకాస్త మెరుగుపర్చాలని ఆశతోనే ఈ బాధ్యత తీసుకుంటాను అనే భావన కలగాలి. ఇతరులలో స్ఫూర్తి నింపడానికి ఉపాధ్యాయ వృత్తిలో అవకాశాలు మెండు" అని న్యూయార్క్ సిటీ టీచర్ ఒకరు చెప్పిన మాటలను ఆచరణలో పెట్టగలిగితే, ఉపాధ్యాయునికి అంతకు మించిన ఆనందం ఏముంటుంది? దేశ భవిష్యత్తు నాలుగు గోడల మధ్య రూపుదిద్దుకుంటుందని మన తొలి ప్రధాని నెహ్రూ చెప్పారు. "ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం అంత సులువేమీ కాదు. అందుకు ఎంతో త్యాగం అవసరం. అయితే దీనిలో ఎన్ని కష్టాలున్నా%॰%వ్యాపారం కంటే బోధించే పని ఎంతో ప్రతిఫలాన్నిస్తుందని నేను భావిస్తున్నాను" అంటారు కెనడా ఉపాధ్యాయుడు మాడ్రిడ్. ఇవన్నీ ఉపాధ్యాయుల గొప్పదనాన్ని చెప్పే మాటలే కాదు. ఆచరించిన చోట అద్భుత ఫలితాలు వచ్చాయి. వస్తాయి. ఉపాధ్యాయులు పాఠశాలల నుంచి బదిలీపై వెళుతుంటే పిల్లలతో పాటు గ్రామం మొత్తం విలపించిన సందర్భాలున్నాయి. ఒక ఉపాధ్యాయుడు అడవి దారుల వెంట ప్రయాణం చేసి పాఠశాలకు వచ్చి చదువు చెబుతుంటే, పేద తల్లిదండ్రులు డబ్బులు వేసుకుని గుర్రం కొనిచ్చిన సందర్భాలున్నాయి. ఉపాధ్యాయ కుటుంబం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధపడితే, ఆ కుటుంబాన్ని రక్షించి, ఆదరించి తమ గ్రామంలో ఒక మనిషిగా ప్రేమించిన గ్రామాలు ఉన్నాయి. ఈ సంఘటనలన్నీ ఉపాధ్యాయులపై మరింత బాధ్యతను పెంచుతున్నాయి. ఉపాధ్యాయులు వృత్తిని ప్రేమిస్తున్నారు. పిల్లల్ని ప్రేమిస్తున్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని ప్రేమిస్తున్నారు. ఇదే ఉపాధ్యాయ వృత్తి యొక్క లక్ష్యం అని చెబుతున్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుంటే మనందరం ఉపాధ్యాయ పోస్టును వృత్తిగా కాక బాధ్యతగా భావిస్తాం.

### గుండెల్లో ఆర్ద్రత

పాఠశాలకు వచ్చే విద్యార్థుల అమ్మానాన్నలు బతుకు తెరువు కోసం నెలల తరబడి వలసపోతే తిరిగి ఎప్పుడు వస్తారోనని ఎదురు చూసే పిల్లల మనోవేదన అర్థం కావలసింది ఎవరికి? ఇంట్లో తల్లిదండ్రులు గొడవ పడితే అన్నం తినకుండా పాఠశాలకు వచ్చిన పిల్లల ఆకలి కడుపుని తడిమి చూడాల్సింది ఎవరు? అందరూ ఉల్లాసంగా ఆడుకుంటుంటే, ఒక మూల కూర్చుని దీనంగా బయటకు కనపడకుండా ఏడుస్తున్న వారిని అక్కున చేర్చుకోవాల్చింది ఎవరు? తల్లి లేక తండ్రి లేక ఇద్దరూ లేకుండా పెరిగే పిల్లలకి తల్లి, తండ్రి ప్రేమను ఇచ్చేది ఎవరు? పాఠం చెబుతుంటే వంటగది వైపు పదేపదే చూస్తున్న ఆ విద్యార్థి భావాన్ని అర్థం చేసుకునేది ఎవరు? చిరిగిన బట్టలలో నుంచి శరీరాన్ని కనపడకుండా కాపాడుకుంటున్న విద్యార్థి మానసిక పరిస్థితిని అర్థం చేసుకునేది ఎవరు? ఇంటికి వెళితే భోజనం దొరకని పిల్లలకు 365 రోజులు బడి ఉంటే మంచిదని కోరుకునే వారి కోరిక తీర్చేదెవరు? ఇలాంటి పరిస్థితులను అర్థం చేసుకోవాల్సింది కచ్చితంగా ఆ పాఠశాలలో విద్యను బోధించడానికి నియమితులైన ఉపాధ్యాయులే. అక్షర జ్ఞానం నేర్పడమే చదువు కాదని, భావోద్వేగాల ఒత్తిడిని తగ్గించడం కూడా చదువేనని, భవిష్యత్ మీద ఆశ కల్పించాల్సింది, దానికి కావలసిన బాట ఏర్పరచాల్సింది, విద్యార్థుల గుండె లోతుల్లోకి తొంగి చూడాల్సింది ముమ్మాటికీ ఉపాధ్యాయులే.

### వాస్తవాలు చెప్పాలి

అభూత కల్పనలను కాదు, నిరూపించిన అంశాలను బోధించాలి. నిజం గడప దాటే లోపు అబద్ధం ఊరంతా ఊరేగి వస్తుందని సామెత. ప్రతి సంఘటన వెనుక ఉన్న కారణాలను విశ్లేషించుకునే శక్తిని విద్యార్థికి అందచేయాలి. మనిషే ఎందుకు నిటారుగా నిలబడ్డాడో చెప్పాలి. శ్రమే ఉత్పత్తికి కీలకమని, ఉత్పత్తి సంపదకు మూలమని, ఆ సంపదను సృష్టించిన వారికి సంపద ఎందుకు చెందడం లేదో చెప్పాలి. ప్రభుత్వాలు మారినా, పార్టీల అధికారాలు మారినా, పిల్లల తల్లిదండ్రుల బతుకులు ఎందుకు మారడం లేదో చెప్పాలి. ఏ దేశంలో లేని కులం భారతదేశంలో ఎందుకు ఉందో చెప్పాలి. దానిని సృష్టించింది ఎవరో విడమర్చి చెప్పాలి. మానవత్వాన్ని పెంచడం కోసమే మతమైతే మతం పేరుతో ఎందుకు గొంతులు కోస్తున్నారు? ఎందుకు విధ్వంసం సృష్టిస్తున్నారో చెప్పాలి. ఇదేదో ప్రత్యేకంగా బోధించడం కాదు, బోధనలో భాగం కావాలి. విద్యార్థులకు చెప్పాలంటే ముందుగా ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలి.

---

## గుజరాత్ ఘోర విమాన ప్రమాదంపై మాజీ ఎంపీ నామ తీవ్ర విచారం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



గుజరాత్ రాష్ట్ర రాజధాని అహ్మదాబాద్ వద్ద గురువారం మధ్యాహ్నం లండన్ వెళ్తున్న విమానం ఘోర ప్రమాదానికి గురి కావడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. టేకాఫ్ సమయంలో విమానాశ్రయానికి సమీపాన ఉన్న మెడికల్ కాలేజీ భవనం పైన అది కూలడంతో పలువురు ప్రయాణీకులు మెడికల్ విద్యార్థులు కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని నామ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్రాన్ని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆయన కోరారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యానివ్వాలని నామ భగవంతున్ని ప్రార్థించారు.

## విమాన ప్రమాదం అత్యంత బాధాకరం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

### ఎర్నేని వెంకటరత్నం బాబు

**కోదాడ అక్షిత ప్రతినిధి**



అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దుర్ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డ్రీమ్ లైనర్ విమానంలో సాంకేతిక లోపాలతో దుర్ఘటన జరిగి ఉండొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు ప్రయాణికులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ తరపున ఎర్నేని వెంకటరత్నం బాబు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మృతుల కుటుంబాలను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని వారు కోరారు. సానుభూతి వ్యక్తం చేసిన వారిలో రావెళ్ల కృష్ణారావు 21 వ వార్డు ఇంచార్జ్ చామర్తి బ్రహ్మం పలువురు ఉన్నారు

---

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

### మెడికల్ కాలేజీ హాస్టల్ భవన పునర్నిర్మాణం

### ప్రమాదంలో రమేశ్ అనే వ్యక్తి మృత్యుంజయుడు

### టాటా గ్రూప్ సంస్థ ప్రకటన విడుదల

**అహ్మదాబాద్, అక్షిత బ్యూరో :**

అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై టాటా గ్రూప్ స్పందించింది. ఈ విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఆ యా కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని వెల్లడించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నీ భరిస్తామని టాటా గ్రూప్ సంస్థ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ భవనాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడించింది. ఈ మేరకు గురువారం టాటా గ్రూప్ ఎక్స్ వేదికగా స్పందించింది. మరోవైపు ఈ ప్రమాద ఘటన నుంచి ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు. 11ఏ సీటు– ప్రయాణికుడు రమేశ్ బతికారన్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడిన రమేశ్ బిశ్వాస్‌కు ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని వివరించారు. ఈ ప్రమాద మృతుల సంఖ్యపై ఇప్పుడే తామేమీ చెప్పలేమన్నారు. నివాస ప్రాంతంలో విమానం కూలినందున మృతుల సంఖ్య ఎక్కువే ఉండ వచ్చని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభిప్రాయపడ్డారు. జూన్ 12వ తేదీ మధ్యాహ్నం 1.39 గంటలకు అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని నిమిషాలకే ఆ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 241 మంది మరణించారు. వీరిలో 229 మంది ప్రయాణికులు, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. న్యూఢిల్లీ నుంచి వయా అహ్మదాబాద్ మీదగా లండన్‌కు ఈ విమానం వెళ్తోంది. మరోవైపు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ ఘటన జరిగిన వెంటనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రామ్మోహన్ నాయుడులు వేర్వేరుగా అహ్మదాబాద్‌కు చేరుకుని ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు.

## డ్రీమ్‌లైనర్

## విమానాల భద్రతపై అనుమానాలు

### ఉత్పత్తి..నాణ్యతలపై పలు సందేహాలు

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండిమా విమానం ప్రమాదానికి గురైంది. లండన్‌లోని గాట్విక్‌కు వెళు న్న ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ–171 కుప్పకూలింది. ఇది బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ విమానం. టేకాఫ్ అయిన కొద్ది సమయంలోనే అదుపు తప్పింది. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలానికి చేరుకొని, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787–8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి పక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడు తోందంటూనే,.. విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్ 787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు. ఆయా సమస్యలు విమానాల వయసు పెరిగే కొద్ది ప్రమాదాల బారినపడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. విజిల్‌బ్లోయర్ వాదనలపై ఎఫ్ఏఏ సైతం దర్యాప్తు చేశారు. 787 నిర్మాణాన్ని ప్రభావితం చేసే ఏరోస్పేస్ –గ్రేడ్ –టైటానియం మిశ్రమం బదులుగా స్టాండర్డ్ – టైటానియం తదితన పదార్థాలను వినియోగిస్తున్నట్లు– ఎఫ్ఏఏ గుర్తించింది. 787 డ్రీమ్‌లైనర్ ఉత్పత్తిలో బోయింగ్ అనేక సమస్యలను ఎదుర్కొంది. ప్రధాన సమస్యల్లో ఒకటి దాని సరఫరా గొలుసు, ఉత్పత్తి పక్రియలో జాప్యం. అలాగే, బోయింగ్ విమానం ఈ మోడల్‌లోని భాగాలకు నాణ్యత నియంత్రణ లేదని తేలింది. దాంతో భద్రతా సమస్యలను లేవనెత్తింది. భద్రతా సమస్యల కారణంగా, విమానం భద్రత, నాణ్యతను ప్రశ్నించిన నియంత్రణ సంస్థల నుంచి బోయింగ్ దర్యాప్తులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ వివాదాలు బోయింగ్‌కు ఆర్థిక నష్టాలను తీసుకువచ్చాయి. అదే సమయంలో కంపెనీ ప్రతిష్టను సైతం ప్రభావితం చేశాయి. బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్ జెట్ చుట్టూ ఉన్న వివాదం విమానయాన పరిశ్రమలో నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి పక్రియల ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. బోయింగ్ ఈ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంది. కానీ, వివాదం కంపెనీ ప్రతిష్ట, ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసింది.

## విమానప్రమాదం

## లో 242 మంది మృతి చెందినట్లే

### నివాస ప్రాంతంలో ప్రమాదం వల్ల మృతుల సంఖ్య పెరిగే ఛాన్స్

### అహ్మదాబాద్ పోలీసు కమిషనర్ జీఎస్ మాలిక్

అహ్మదాబాద్‌లో ఇవాళ జరిగిన విమాన ప్రమాదంలో 242 మంది మరణించారు. విమానాశ్రయం నుంచి టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాల్లోనే ఆ విమానం కూలింది. ప్రమాదం నుంచి ఎవరూ బ్రతికినట్లు– లేరని అహ్మదాబాద్ పోలీసు కమిషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు. అంతర్జాతీయ మీడియా సంస్థ ద అసోసియేటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. రెసిడెన్షియల్ ప్రాంతంలో విమానం కూలడం వల్ల అదనంగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన చెప్పారు. అయితే బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదం వల్ల మొత్తం ఎంత మంది చనిపోయారన్న విషయాన్ని ఇప్పుడే చెప్పలేమని, దానిపై త్వరలో ప్రకటన చేస్తామన్నారు. ప్రమాద సమయంలో విమానంలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది ఉన్నారు. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటీ–ష్ జాతీయులు, ఏడు మంది పోర్చుగీస్, ఓ కెనడా దేశస్థుడు ఉన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘనీనగర్ ఏరియాలో ఉన్న దార్‌పుర్‌లో విమానం కూలింది. ఎమర్జెన్సీ బృందాలు ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ఏ కారణం చేత ప్రమాదం జరిగిందో అధికారులు ఇంకా నిర్ధారించలేదు. విమానంలో ప్రయాణిస్తున్న మాజీ సీఎం విజయ్ రూపానీ మృతిచెందినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది.

## ఇదొక ఘోర విషాద ఘటన

### సంతాపం ప్రకటించిన విదేశాంగ శాఖ

**అహ్మదాబాద్, అక్షిత బ్యూరో :**

అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాద దుర్ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన చేసింది. ఈ ప్రమాదంలో చాలా మంది మరణించినట్లు– వెల్లడించింది. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘటన మాటలకందని పెను విషాదం. ఇప్పటివరకు ఉన్న అప్‌డేట్ ప్రకారం ఇందులో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మృతుల్లో ఎక్కువ మంది విదేశీయులు ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. ఘటనకు సంబంధించిన అప్‌డేట్స్‌ను సంబంధిత శాఖకు ఎప్పటికప్పుడు పంచుకుంటాయని పేర్కొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# స్టీవ్ స్మిత్ రికార్డుల వర్షం



**అక్షిత ప్రతినిధి :**

'క్రికెట్ కా మక్కా' అని పిలుచుకునే లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో సాధించే ఘనత క్రికెటర్లకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆ స్టేడియంలో చిన్న రికార్డు నమోదైన, పాత రికార్డు బద్దలైనా ప్లేయర్లకు అది ఆ క్షణం ఒక చరిత్ర అవుతుంది. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ స్టీవ్ స్మిత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మొదటి రోజున చారిత్రాత్మక ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో క్లిష్ట పరిస్థితుల్లో బ్యాటింగ్ చేస్తూ, 99 సంవత్సరాల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. 1926లో ఆస్ట్రేలియాకు చెందిన వారెన్ బార్డ్లీ సాధించిన రికార్డును బద్ధలుకొట్టాడు స్మిత్.

ఆస్ట్రేలియా జట్టు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్ ను పేలవంగా మొదలుపెట్టింది. మొదటి రోజు ప్రారంభంలోనే కేవలం ఏడు ఓవర్లలోనే జట్టులోని ఇద్దరు స్టార్ బ్యాటర్లు ఔటయ్యారు. అయితే స్టీవ్ స్మిత్ ఒక ఎండ్‌లో క్రీజులో నిలబడి ఓపికగా బ్యాటింగ్ చేశాడు. అతను 112 బంతుల్లో 10 ఫోర్ల సహాయంతో 66 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అనేక రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. స్మిత్ ఆడిన ఈ ఇన్నింగ్స్ ఆస్ట్రేలియాకు స్కోరు అందించడమే కాకుండా, లార్డ్స్‌లో టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన విదేశీ బ్యాట్స్‌మన్ గా నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియా మాజీ బ్యాట్స్‌మన్ వారెన్ బార్డ్లీ పేరిట ఉంది, అతను 1909 నుండి 1926 వరకు లార్డ్స్‌లో 5 టెస్ట్ మ్యాచ్‌ల 7 ఇన్నింగ్స్‌లలో 575 పరుగులు చేశాడు. స్మిత్ 591 పరుగులు చేశాడు. స్మిత్ ఈ మైదానంలో 2 సెంచరీలు, 3 అర్ధ సెంచరీలు సాధించాడు. ఈ మ్యాచ్ సందర్భంగా స్మిత్ క్రికెట్ చరిత్రలో ఇద్దరు గొప్ప ఆటగాళ్లు అయిన సర్ డాన్ బ్రాడ్‌మన్, గ్యారీ సోబర్స్‌ను కూడా అధిగమించాడు. బ్రాడ్‌మన్ లార్డ్స్‌లో 4 టెస్ట్ మ్యాచ్‌ల 8 ఇన్నింగ్స్‌లలో 551 పరుగులు చేశాడు. గ్యారీ సోబర్స్ 5 టెస్ట్‌ల 9 ఇన్నింగ్స్‌లలో 571 పరుగులు చేశాడు. తన తదుపరి ఇన్నింగ్స్‌లో మరో 9 పరుగులు చేస్తే, లార్డ్స్ లో టెస్ట్ క్రికెట్‌లో 600 పరుగులు చేసిన ప్రపంచంలోని మొదటి బ్యాటర్ అవుతాడు. స్మిత్ లార్డ్స్ మైదానంలో రికార్డుల వర్షం కురిపించాడు. ఇంగ్లాండ్‌లో అత్యధికంగా యాభైకి పైగా స్కోర్లు సాధించి, అగ్రస్థానంలో నిలిచాడు. ఇప్పుడు అతని పేరు మీద 23 టెస్ట్ మ్యాచ్‌లలో 18 సార్లు 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన రికార్డు ఉంది. ఇంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన అలన్ బోర్డర్ (25 టెస్ట్‌లలో 17 సార్లు), వెస్టిండీస్ దిగ్గజం వివ్ రిచర్డ్స్ (24 టెస్ట్‌లలో 17 సార్లు) లాంటి దిగ్గజాల పేరిట ఉండేది. తాజా ఇన్నింగ్స్ ద్వారా స్టీవ్ స్మిత్ ఆ ఇద్దరినీ అధిగమించాడు. లార్డ్స్ వంటి ప్రతిష్టాత్మకస్టేడియంలో స్మిత్ పేరు ఇప్పుడు సువర్ణ అక్షరాలతో లిఖించుకుంటున్నాడు. ఒకటి రెండు కాదు పలు రికార్డులను స్టీమ్ స్మిత్ తన పేరిట నమోదు చేసుకుంటున్నాడు.



## కోహ్లీ రిటైర్మెంట్? పలికిన తీరు తనను బాధించింది

### భారత మాజీ కోచ్? రవిశాస్త్రి

**అక్షిత ప్రతినిధి :**

టీమ్?ఇండియా స్టార్? బ్యాటర్? విరాట్? కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్? పలికిన తీరు తనను బాధించిందని భారత మాజీ కోచ్? రవిశాస్త్రి అన్నాడు. బీసీసీఐ, ప్లేయర్లకు మధ్య మరింత సమన్వయం అవసరమని అభిప్రాయపడ్డాడు. కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్? ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిందన్నాడు. కోహ్లీ తీసుకున్న నిర్ణయం తన ఫ్యాన్స్?ను కూడా బాధపెట్టింది. రీసెంట్?గా సోనీ స్పోర్ట్స్ నెట్?వర్క్?తో చిట్?చాట్?లో పాల్గొన్న రవిశాస్త్రి, విరాట్? రిటైర్మెంట్? ఉద్దేశించి ఎమోషనల్ అయ్యాడు.కోహ్లీ రిటైర్మెంట్? పై స్పందించిన రవిశాస్త్రి బాధగా ఉందని అన్నాడు. ప్లేయర్లకు, బోర్డుకు మధ్య మరింత సమన్వయం ఉండాలి అని అభిప్రాయపడ్డాడు. 'ఈ విషయంలో నేను ఏదైనా చేయగలిగే స్థాయిలో ఉంటే, ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్? తర్వాత భారత టెస్టు కెప్టెన్?గా నియమించేవాడిని' అని మాట్లాడిన మాజీ కోచ్? రవిశాస్త్రి అన్నాడు. రోహిత్? శర్మ టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత, మే నెలలో కోహ్లీ వన్డే క్రికెట్?కు రిటైర్మెంట్? ప్రకటించాడు. కోహ్లితో రవిశాస్త్రికి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. 2017-2021 మధ్యలో విరాట్ కెప్టెన్?గా ఉన్నప్పుడు రవిశాస్త్రి కోచ్?గా ఉన్నాడు. వీరిద్దరి నాయకత్వంలో ఇండియా 2019లో ఐసీసీ ప్రపంచ కప్? సెమీఫైనల్?కు చేరుకుంది. ఆస్ట్రేలియాను తమ సొంత గడ్డపైనే టీమ్ఇండియా టెస్ట్ సిరీస్? విజయాలను సాధించింది. 2018- 2019, 2020-21లో వరుస సిరీస్?ల్లో విజయం సాధించింది. కోహ్లీ 2011లో జమైకాలోని కింగ్?స్టన్?లో వెస్టిండీస్?తో జరిగిన టెస్ట్ మ్యాచ్?లో కోహ్లీ అరంగేట్రం చేశాడు. ఇండియా టీమ్?కు బ్యాటింగ్?లో బ్యాక్ బోన్?గా నిలిచాడు. కోహ్లీ కెరీర్?లో 123 టెస్ట్?ల్లో 210 ఇన్నింగ్స్ ఆడాడు. విరాట్ టెస్ట్ కెరీర్?లో 9230 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్?లో 10,000 పరుగులు మైలురాయికి 770 పరుగుల దూరంలోనే ఆగిపోయాడు. ఇక టెస్టుల్లో విరాట్ టాప్ స్కోర్ 254వి. ఇది 2019లో దక్షిణాఫ్రికాతో జరిగిన పుణె మ్యాచ్?లో సాధించాడు.

# ఔషధానికి ఏఐ దన్ను

## పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో అత్యాధునిక ఏఐ ఆధారిత జెనోమిక్ సొల్యూషన్స్ ఎంజీఐ టెక్‌తో జీనీపవరెక్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం


**హైదరాబాద్ సిటీబ్యూరో, అక్షిత ప్రతినిధి :**

లైఫ్‌సైన్సెస్ రంగంలోనూ కృత్రిమ మేధస్సు (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులను జన్యు శాస్త్రం సాయంతో నిర్మూలించే అధ్యయనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ కీలకంగా మారుతున్నదిప్పుడు. జెనోమిక్స్ ఆధారంగా పర్సనలైజ్డ్ మెడిసిన్ ఆవిష్కరణలో దూసుకుపోతున్న హైదరాబాదీ ఏఐ-ఆధారిత జీనీపవరెక్స్.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్‌కు కీలక భాగస్వామిగా మారింది. ఈ రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో జన్యుశాస్త్ర అధ్యయనంలో ఎన్నో అంతు చిక్కని, సుదీర్ఘకాలంగా వేధించే మొండి వ్యాధులకు కూడా సులభమైన రీతిలో కచ్చితత్వంతో పనిచేసే మందులను తయారు చేసే వీలుంటుంది. అత్యాధునిక సీక్వెన్సింగ్, ఏఐ ఆధారిత విశ్లేషణ, ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్, ప్రెసిషన్ మెడిసిన్, దీర్ఘకాలిక వ్యాధులపై అధ్యయనంలో ఈ సంస్థల భాగస్వామ్యం కీలక మలుపు కానుంది.అత్యంత ప్రభావవంతంగా పనిచేసే పర్సనలైజ్డ్ మెడిసిన్ తయారీ, క్లినికల్ గ్రేడ్ జన్యు సేవలు, జన్యు శాస్త్రం, బయో ఇన్ఫర్మేటిక్స్ వంటి అంశాల్లో ఈ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందించనున్నాయి. ఏఐ ఆధారిత డేటా, సీక్వెన్ ప్లాట్‌ఫారంలను కలిగిన ఎంజీఐతో కలిసి పనిచేయడంలో జన్యుశాస్త్రంతో కూడిన వ్యక్తిగత వైద్య సేవల్లో గేమ్ ఛేంజర్‌గా మారుతుందని జీనీపవరెక్స్ వ్యవస్థాపకులు డా. కళ్యాణ్ రామ్ ఉప్పలూరి తెలిపారు.

ఎంజీఐ వద్ద ఉన్న అత్యంత బలమైన సీక్వెన్సింగ్ ప్లాట్‌ఫారంలను తమవద్ద ఉన్న ఏఐ ఆధారిత టెక్నాలజీతో సమ్మిళతం చేయనున్నట్టు చెప్పారు. దీంతో మరింత కచ్చితత్వంతో, లోతైన వివరణాత్మక ఫలితాలను పొందడానికి వీలుంటుందని, దీంతో సకాలంలో ఆరోగ్య సంరక్షణకు నివారణ పరిష్కారాలను పొందవచ్చని జీనీపవరెక్స్ ఎండీ డా. హిమ జ్యోతి చల్లా పేర్కొన్నారు. అనంతరం ఎంజీఐ టెక్ కంపెనీ ఆసియా-పసిఫిక్ జీఎం రాయ్ టాన్ మాట్లాడుతూ.. 'పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో వైద్య సేవలు అందించడంలో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలకపాత్రను పోషించనుంది. జీనీపవరెక్స్ వద్ద ఉన్న వినూత్న ఏఐ ఆధారిత విశ్లేషణలతో అధునాతన జన్యు సాంకేతికతలను అనుసంధానం చేయడం వలన ఊహించని స్థాయిలో సత్ఫలితాలు పొందే వీలుంటుంది' అన్నారు.

### అంతర్జాతీయ స్థాయికి..

హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ దేశవ్యాప్తంగా ఏఐ ఆధారిత జెనోమిక్ హెల్త్‌కేర్ సేవలను అందిస్తోంది. నాన్-కమ్యూనికెబుల్ వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో జీనీపవరెక్స్ ప్రసిద్ధి చెందింది. గుండె సంబంధిత వ్యాధులు, డయాబెటిస్, వంశపారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు, ఫార్మాకో జెనోమిక్స్, దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధిత వ్యాధుల స్థితిగతులను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తూ అధునాతన వైద్యానికి అవసరమైన టెక్నాలజీని అందిస్తోంది. అదేవిధంగా సింగపూర్ కేంద్రంగా 6 ఖండాల్లో విస్తరించిన ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్ సంస్థ.. లైఫ్‌సైన్స్ ఆర్‌అండ్‌డీ అంశాల్లో అగ్రగామిగా ఎదిగింది. అత్యంత సమర్థవంతమైన క్లినికల్ గ్రేడ్ జీన్ సీక్వెన్సర్లను స్వతంత్రంగా అభివృద్ధి చేసి, భారీగా ఉత్పత్తి చేయగల కొన్ని సంస్థలలో ఎంజీఐ ఒకటి. కాగా, జన్యుశాస్త్ర పరిశోధనలో ఈ రెండు సంస్థల కలయికతో హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ అంతర్జాతీయ స్థాయిలో జన్యు సంబంధిత సేవలను అందించే సంస్థగా నిలవనుంది.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## వడ్డీరేట్లు తగ్గించిన మూడు బ్యాంకులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రిజర్వుబ్యాంక్ కీలక వడ్డీరేట్లను అరశాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మరో మూడు ప్రభుత్వరంగ బ్యాంకులు వడ్డీరేట్లను అరవాతం వరకు కోత పెట్టాయి. వీటిలో కెనరా బ్యాంక్‌తోపాటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులు ఉన్నాయి. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు(ఈబీఎల్‌ఆర్), రెపో లింక్డ్ లెండింగ్ రేటు(ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్)ని 50 బేసిస్ పాయింట్లు తగ్గించినట్టు యూనియన్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులు ప్రకటించాయి. కానీ, కెనరా బ్యాంక్ ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్‌ని 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. బ్యాంకులు తీసుకున్న తాజా నిర్ణయంతో నూతన, పాత రిటైల్(గృహ, వాహన, వ్యక్తిగత) రుణాలు, ఎంఎస్‌ఎంఈ రుణాలు తీసుకున్నవారికి ఆర్థిక ప్రయోజనాలు కలుగనున్నాయి.



# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి





## - మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ అథారిటీ చైర్మన్ జి.సబిత

రామన్నపేట అక్షిత ప్రతినిధి

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి.సబిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ శిరీష పిలుపునిచ్చారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జరిగిన ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాల కార్మికుల పై లేబర్ డిపార్ట్మెంట్ స్పెషల్ డ్రైవ్ సందర్భంగా రామన్నపేటలో బైక్ మెకానిక్ వద్ద పనిచేసే కళ్లెం శివాజీ అనే బాల కార్మికుని గుర్తించి వారికి యజమానించి రూ.20,000/- రూపాయల పెనాల్టీ వేసి ఆ డబ్బులని బాల కార్మికునికి చెక్కు ద్వారా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్యంలో చదువు సరైన ఆహారం ఉన్నప్పుడే సమాజం లో బాలులు అభివృద్ధి అవుతారని ఆ విధంగా అభివృద్ధి అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భార్ సోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య, లేబర్ ఆఫీసర్ ప్రవీణ్ చంద్, జె.ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మామిడి వెంకట్ రెడ్డి, బర్ల డేవిడ్, అడ్వకేట్స్ పాల్వంచ జగతయ్య, నోముల స్వామి, దినేష్ కుమార్, సుక్క శ్రవణ్ కుమార్, రోసీ తామస్, కోనూరు శ్రీనివాస్, గడ్డం నరసింహ, కోర్టు సూపరిండెంట్లు రాజేంద్రప్రసాద్, నరేష్ కుమార్, మధులిక, పోలీసు, కోర్టు పాల్గొన్నారు.

# చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలి





అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:

ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆగామోత్కూర్ సెక్టార్,సీత్యా తండ, మాడ్గులపల్లి సెక్టార్ చెర్వుపల్లి అంగన్వాడి కేంద్రాల లో గురువారం అమ్మ మాట అంగన్వాడీ బడిబాట కార్య క్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేబద్రాలకు వచ్చిన చిన్నారులకు స్వాగతం పలికి పేరెంట్స్తో సెల్ఫీ ఫొటోలు తీయడం జరిగింది.ఈసంద ర్భంగా అంగన్వాడీ మాడ్గులపల్లి సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం అమ్మలాంటి ఆలనా పాలనా ఆటపాటలతో విద్యను అందించడం జరుగుతుందన్నారు. చిన్నారుల శారీరక అభివృద్ధి సాంఘిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో విద్యను బోదించడం జరుగుతుందని చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వంకుడోతు గీత, రాజ్యం సునీత,ఆయమ్మ,సైదమ్మతో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15 న తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హౌస్ బిల్డింగ్ సొసైటి సమావేశం





ఖమ్మం /అక్షిత బ్యూరో :

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మ్యూచువల్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం జనరల్ బాడీ సమావేశం ఈనెల 15న ఆదివారం మధ్యాహ్నం టీఎన్జీవో ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది అని సొసైటీ అధ్యక్షులు కట్టా కిషోర్ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ తెలియజేసినారు.జిల్లాలో ఉన్న గెజిటెడ్ అధికారులు అందరూ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో గెజిటెడ్ అధికారులకు హౌసింగ్ సొసైటీ ని ఖమ్మంలో 2011లో ఏర్పాటు చేయడం జరిగింది.గెజిటెడ్ అధికారులకు ఇండ్లు నిర్మించుకోవడం కోసం ఖమ్మంలో ఉన్నా జలజ రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్స్ ప్లాట్స్ టీజీవో హౌసింగ్ సొసైటీ ద్వారా అధికారులకు వచ్చే విధంగా ప్రభుత్వాన్ని అడగడానికి ఈ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న గెజిటెడ్ అధికారులు ఈ జనరల్ బాడీ సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.ఈ సమావేశానికి టీజిఓఎస్ 'రాష్ట్ర అధ్యక్షులు మరియు టీజీఈ జేఏసీ సెక్రటరీ జనరల్ గౌరవనీ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు.హౌస్ బిల్డింగ్ సొసైటీ మెంబర్షిప్ తీసుకున్నవారు తప్పనిసరిగా ఈ ఆదివారం జరిగే జనరల్ బాడీసమావేశానికి హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

# రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోండి

## వ్యవసాయ అధికారి పాండురంగ చారి

అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:

కొత్తగా పట్టాదారు పుస్తకం పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పాండురంగ చారి పత్రిక ప్రకటనలో తెలిపారు . వానకాలం సీజన్ కు సంబంధించిన రైతు భరోసా కోసం 05/06/2025 నాటికి డిజిటల్ సంతకం అయినా పట్టాదార్ పాస్ బుక్ పొందిన రైతులు ఈనెల 26 /06/2025 లోపు వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గత సీజన్లో రైతుబంధు పడినవారు దరఖాస్తు చేసుకోనవసరం లేదని తెలిపారు. రైతు భరోసా దరఖాస్తు కావాల్సినవి పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ లను వ్యవసాయ కార్యాలయంలో సంబంధిత అధికారులకు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# బిల్లు రాలేదని సర్కార్ బడికి తాళం

## ఎస్ఐ జోక్యంతో తాళం తీసిన కాంట్రాక్టర్





చేర్యాల, అక్షిత ప్రతినిధి:

పాఠశాల అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు రాలేదని కాంట్రాక్టర్ పాఠశాల ప్రారంభం రోజే తాళం వేసిన ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ఆకునూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు సంవత్సరాల క్రితం పాఠశాల అభివృద్ధికి మన ఊరి మన బడి నిధుల కింద నూతన డైనింగ్ హాల్, టైల్స్, ఎలక్ట్రిషన్ వర్క్ లు చేసిన బిల్లులు రూ. 8.50 లక్షలు రావాలని అనేకసార్లు జిల్లా స్థాయి అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ బిల్లులు మంజూరు చేయలేదని, తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టలేకపోతున్నానని మాజీ ఎస్ఎంసీ చైర్మన్, కాంట్రాక్టర్ కోతి దాసు వాపోయాడు. ఈ విషయంపై నిరసనగా గురువారం పాఠశాల పున:ప్రారంభం రోజు హై స్కూల్ గేటుకు తాళం వేషానన్నాడు. హెచ్ఎం సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న చేర్యాల ఎస్ఐ నీరేష్ వెంటనే డి ఈఓ తో మాట్లాడించి సర్దు చెప్పడంతో తాళం తీశారు.

# క్షౌర వృత్తిదారుల సమస్యలపై జూన్ 17న చలో ఇందిర పార్క్

## ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## చెన్నారం మల్లేష్ రాష్ట్ర కార్యదర్శి



రామన్నపేట అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ క్షౌరవృతిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్షౌరవృతిదారులకు ప్రభుత్వం ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఎల్టి 2 కేటగిరీ నుండి ఎల్టి 4 కేటగిరిగా మార్చాలని కోరుతూ ఈ నెల జూన్ 17న ఇంద్ర పార్క్ ముందు జరిగే ధర్నాలో క్షౌరవృత్తిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్ కోరారు. మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ వృత్తిదారులకు (సెలూన్ షాపులకు ) 200 యూనిట్లు ఉచితంగా అందించిన గత ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో ఇప్పటి వరకు పెండింగ్లో బిల్లులు చెల్లించకుండా కరెంట్ అధికారులు వృత్తిదారులను వేధిస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసి బిల్లులు చెల్లించాలని కోరారు.వృత్తి దారులకు ప్రభుత్వమే ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, 50 సంవత్సరాలు నిన్న క్షౌర వృత్తి దారులకు వృద్ధాప్య పింఛను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సంఘం నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం ,వేముల సైదులు, టౌన్ అధ్యక్షులు రాపర్తి గణేష్ , జిల్లా నాయకులు పాల్వంచ ప్రతాప్, వేముల మల్లేష్, అశోక్ , నరేష్ , రవి , తదితరుల పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

## పర్మిషన్ లేకుండా ఇసుకను తరలిస్తే కేసు నమోదు చేస్తాం

## అడ్డగూడూర్ ఎస్సై వెంకట్ రెడ్డి

అడ్డగూడూర్, అక్షిత ప్రతినిధి:



ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు అడ్డగూడూరు ఎస్సై వెంకట్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు . మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామానికి చెందిన పల్లెర్ల శ్రీను తండ్రి రోశయ్య ఎలాంటి పర్మిషన్ లేకుండా మోత్కూరు మండలం సదర్శపురం గ్రామం నుండి అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా విశ్వాసనీయ సమాచార మేరకు హెడ్ కానిస్టేబుల్ వెంకన్న అక్కడికి వెళ్లి ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నారు . ఎలాంటి పర్మిషన్ లేకపోవడంతో టీఎస్ 30 హెచ్ 4378 మహేంద్ర 575 డిఐ భూమిపుత్ర ఇసుక ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్లు అడ్డగూడూరు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

# శ్రీ మల్లికార్జున స్వామి సన్నిధిలో పోచంపల్లి పట్టు వస్త్రాలు తయారు చేయు యంత్రం ప్రారంభం

కొమురవెల్లి అక్షిత న్యూస్:



కొమురవెల్లి మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు దేవాలయ ప్రాంగణం నందు మొదటిసారిగా దాతలు మల్యాల మధుసూదన్ సునీత దంపతుల సహకారంతో ప్రత్యేకంగా మగ్గాలు ఏర్పాటు చేసుకొని నియమ నిష్ఠలతో పోచంపల్లి పట్టు వస్త్రాలు తయారు చేయడం ప్రారంభించడం జరిగిందని ఆలయ ఈవో అన్నపూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్య నిర్వహణ అధికారి బుద్ధి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ధర్మకర్తలు లింగంపల్లి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, చిగిరి కొమురయ్య, అల్లం శ్రీనివాస్, పర్యవేక్షకులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. మరియు ఎస్ఎస్ జయరాజ్ చేనేత బృందం వారిచే తయారు చేయడం జరుగుతున్నది.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడి మృతి

రామన్నపేట అక్షిత ప్రతినిధి





రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు నోముల వంశీ గౌడ్ వయసు 25 సంవత్సరాలు తండ్రి నోముల చిన్న నర్సింహా గీత వృత్తిలో భాగంగా తేది 10.06.2025 మంగళవారం సాయంత్రం బరిశేట్టి బుచ్చయ్య బావి దగ్గర తాటి చెట్టు ఎక్కి కల్లు తీయుచుండగా ప్రమాదవశాత్తు మోకు జారీ తాటి చెట్టు పై నుండి కిందపడి తలకు తీవ్ర గాయాలయినాయి. గాయపడిన వంశీ గౌడ్ ను రామన్నపేట ప్రభుత్వ ఏరియా దవాఖానలో చికిత్స చేసి, నార్కట్ పల్లి లోని కామినేని హాస్పిటల్ కు తరలించారు.సీరియస్ గా ఉందని కొత్తపేటలోని ఓమిని హాస్పిటల్ కు పంపించడం జరిగింది. హాస్పిటల్లో చికిత్స పొందుతూ తేది 12.06.2025 గురువారం రోజు ఉదయం 11 గంటల సమయంలో మృతి చెందడం జరిగింది. మృతి చెందిన గీత కార్మికుడికి ప్రభుత్వం ద్వారా వచ్చే ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి, నిరుపేద అయిన నోముల చిన్న నరసింహ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాల్సిందిగా కల్లుగీత కార్మిక సంఘం జనంపల్లి కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు.


# ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలి... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ....

జనగామ, అక్షిత ప్రతినిధి:

బుధవారం రోజున ఉదయం ప్రమాదవశాత్తు గాయపడి... సోమాజిగూడ యశోధ హాస్పిటల్ లో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆసుపత్రిలో ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం త్వరగా కోలుకుని జనజీవనంలోకి రావాలని పద్మశ్రీ మందకృష్ణ ఆకాంక్షించారు.



7
హైదరాబాద్
శుక్రవారం,
13 జూన్ 2025
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

# హరిహర వీరమల్లుపై క్రేజీ అప్‌డేట్..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరిహర వీరమల్లు చిత్రం జూన్‌లో విడుదల అవుతుందని ఆశగా ఎదురు చూసారు. కాని పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. హరిహర వీరమల్లు సినిమా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణ సారథ్యంలో రూపొందుతుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోపాటు జ్యోతికృష్ణ దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా వాస్తవంగా జూన్ 12వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున మూవీ వాయిదా పడింది. హరిహర వీరమల్లు చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఇరాన్ తో పాటు ఇతర దేశాల్లో టెక్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మేకర్స్ మరోసారి మూవీని వాయిదా వేసినట్టు తెలుస్తుంది. ఇంకా ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ నెవర్ బిఫోర్ లెవెల్లో ఉంటుంది అని మేకర్స్ ప్రామిస్ చేశారు.





# నాకు నిజంగా అవగాహన లేదు..

## ఆధారాలు లేని అభియోగాలు నాపై మోపొద్దు: మంగ్లీ

తెలంగాణ పాటలతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది ప్రముఖ సింగర్ మంగ్లీ. ఇప్పుడిప్పుడే కెరీర్‌లో ఎదుగుతున్న మంగ్లీ తన బర్త్ డే పార్టీతో చిక్కుల్లో పడింది. మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో మంగ్లీ తన బర్త్‌డే సందర్భంగా ఓ పార్టీ ఇచ్చింది. అయితే ఆ పార్టీలో గంజాయి, డ్రగ్స్ వినియోగం జరుగుతుందంటూ పోలీసులకి సమాచారం అందడంతో పోలీసుల బృందం రైడ్ చేశారు. ఇందులో భాగంగా దామోదర్ అనే వ్యక్తి గంజాయి సేవిస్తూ దొరికిపోయాడు. ఇక ఈ పార్టీలో తెలుగు సినిమా రంగానికి చెందిన యువ తార దివి , యువ పాటల రచయిత కాసర్ల శ్యామ్, యువ సింగర్ ధనుంజయ్, ఓ నిర్మాత కూడా ఉన్నట్టు తెలుస్తుంది.

# పరిచయమిలా.. పరిమళములా..

ప్రేమకథలు ఎవర్‌గ్రీన్. ఇక వాటికి ఊటీలాంటి పర్వతప్రాంత నేపథ్యం తోడైతే కథలోని ఫీల్ మరింత రెట్టింపవుతుంది. మంచు జడిలో తడిసిన ప్రకృతి అందాలు ప్రేక్షకులను కనువిందు చేస్తాయి. '8వసంతాలు' అలాంటి బ్యూటీఫుల్ పొయెటిక్ మూవీ అని చెబుతున్నారు మేకర్స్. ఇందులో 'మ్యాడ్' ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ ప్రధాన పాత్రధారి. ఫణీంద్ర నర్సెట్టి దర్శకుడు. ఈ నెల 20న విడుదలకానుంది. ఈ నేపథ్యంలో బుధవారం 'పరిచయమిలా..' అంటూ సాగే మెలోడీసాంగ్‌ను విడుదల చేశారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ స్వరపరచిన ఈ పాటను సీనియర్ గాయని చిత్ర ఆలపించారు. 'కనులకు తెలియని కలలను కంటు న్నా.. ఇదివరకెరుగని ఉదయం చూస్తున్నా ..పరిచయమిలా.. పరిమళములా మనసునంటి వదలదేలా..' అంటూ అందమైన ప్రేమభావనలకు అద్దంపడుతూ ఈ పాట సాగింది. విజువల్స్ కట్టిపడేసేలా ఉన్నాయి. ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, నిర్మాణ సంస్థ: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రచన-దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి.





# సూర్య 46 మొదలైంది

గత రెండు చిత్రాల ఫలితాలు నిరుత్సాహపరచడంతో అగ్ర నటుడు సూర్య ఇప్పుడు మంచి హిట్ కోసం నిరీక్షిస్తున్నారు. అభిమానులు కూడా ఆయన స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ ఇస్తారని ధీమాగా ఉన్నారు. ఈ నేపథ్యంలో సూర్య46వ చిత్రం బుధవారం సెట్స్‌మీదకు వెళ్లింది. 'లక్కీ భాస్కర్' ఫేమ్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టిన సందర్భంగా చిత్రబృందం కొత్త పోస్టర్‌ను సోషల్‌మీడియా ద్వారా పంచుకుంది. 'వేడుక, భావోద్వేగం మరియు వినోదం వైపు తొలి అడుగు' అంటూ ఆ ఫొటోకు క్యాప్షన్‌ను జత చేసింది. 'లక్కీ భాస్కర్' తరహాలోనే బలమైన భావోద్వేగాలు, హ్యూమన్ డ్రామా కలబోసిన కథాంశమిదని, వైవిధ్యానికి చిరునామాగా అభివర్ణించే సూర్య కెరీర్‌లో మరో ప్రత్యేకమైన చిత్రంగా నిలిచిపోతుందని మేకర్స్ తెలిపారు.



# వింటేజ్ కామెడీ హంగామా

చిరంజీవి నటిస్తున్న 157వ సినిమా తాజా షెడ్యూల్ బుధవారం ముస్సోరీలో మొదలైంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో హోల్‌సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నయనతార కథానాయిక. ఇప్పటికే హైదరాబాద్‌లో ఓ షెడ్యూల్ పూర్తయింది.బ్యూటీఫుల్ హిల్‌స్టేషన్ ముస్సోరీలో మొదలైన తాజా షెడ్యూల్ పదిరోజుల పాటు జరుగుతుందని.. చిరంజీవి, నయనతారతో పాటు ప్రధాన తారాగణం పాల్గొంటున్నారని, కొన్ని కీలకమైన వినోదాత్మక సన్నివేశాలను తెరకెక్కిం చబోతున్నామని మేకర్స్ తెలిపారు.నాన్‌స్టాప్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు అనిల్ రావిపూడి ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారని, ఇందులో మెగాస్టార్ చిరంజీవి వింటేజ్ కామెడీ టైమింగ్‌ను మరోసారి చూస్తారని, అభిమానులకు నవ్వుల విందులా ఉంటుందని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాతలు: సాహు గారపాటి, సుస్మిత కొణిదెల, రచన-దర్శకత్వం: అనిల్ రావిపూడి.







# కార్తికేయుడి కథలో ఎన్టీఆర్?

## త్రివిక్రమ్ దర్శకత్వంలో సోషియో, మైథలాజికల్ మూవీ

ఇది తెలుగు ఇండస్ట్రీలో ఎవరూ ఊహించని అనూహ్య పరిణామం. అల్లు అర్జున్‌తో త్రివిక్రమ్ చేయాల్సిన సోషియో, మైథలాజికల్ మూవీ ఇప్పుడు ఎన్టీఆర్‌ను వరించిందని సమాచారం. త్రివిక్రమ్-బన్నీ సినిమాకు రంగం సిద్ధమైందని, ఇక ప్రకటనే తరువాయి అనుకున్నారు. కానీ ఇంతలోనే లెక్కలు మారిపోయాయి. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ సినిమా చేస్తుండటంతో ఇక సుదీర్ఘ నిరీక్షణ ఇష్టం లేక త్రివిక్రమ్..ఎన్టీఆర్ వైపు మళ్లారని ఇన్‌సైడ్ టాక్.అయితే ఈ లేటెస్ట్ డెవలప్‌మెంట్‌తో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషీగా ఉన్నారు. ఎందుకంటే గతంలో త్రివిక్రమ్-ఎన్టీఆర్ కాంబోలో 'అరవిందసమేత వీరరాఘవ' వంటి బ్లాక్‌బస్టర్ వచ్చింది. మరోసారి వారిద్దరి కాంబినేషన్ రిపీట్ కాబోతుండటం, అందునా పౌరాణికాలకు పర్‌ఫెక్ట్ ఛాయిస్ ఎన్టీఆర్ అనే పేరు ఉండటంతో ఆయన అభిమానులు హ్యాపీగా ఉన్నారు.

## ఎమ్మెల్యే పల్లా కోలుకోవాలని అభిమానుల ప్రత్యేక పూజలు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని ఎర్రవల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో గాయపడి హైదరాబాద్ సోమాజిగూడ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని, గురువారం కొమురవెల్లి మల్లికార్జున స్వామి సన్నిధిలో చేర్యాల మండల బిఆర్ఎస్ పార్టీ అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు. మల్లన్న ఆశీర్వాదంతో మరియు జనగామ ప్రజల ఆశీర్వాదంతో త్వరగా కోలుకొని ప్రజాజీవనంలోకి వచ్చి మరెందరికో తోడ్పాటు అందిస్తూ ధైర్యాన్ని కలిపిస్తూ ముందుకు సాగాలని అభిమానులు కాంక్షించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు బొంగరం జితేందర్ రెడ్డి, రాళ్లబండి చందు, తాళ్లపల్లి రాజు, అంకని సురేందర్, మలిపెద్ది బాలింగం తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాల పంపిణీ



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కాశగుడిసెల గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ మరియు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలను నూతన అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ షేక్ సమీర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ , ఉపాధ్యాయులు నరేష్, గ్రామస్తులు షేక్ సుభాన్, షేక్ కమాల్, షేక్ అబ్దుల్, మధార్, రఫీ యుద్దీన్ , షేక్ మధార్, తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు త్వరితంగా పరిహారం చెల్లించండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూముల అప్పజెప్పిన భూ నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న పరిహారం త్వరితగతిన చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి తో కలిసి కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ మెగా టౌన్షిప్ లే అవుట్ అనుమతుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటులో గొర్రెకుంట, ఏనుమాముల, ఖిలా వరంగల్, ఉర్సు మండలాల్లోని గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులకు పెండింగ్లో ఉన్న భూ సేకరణ పరిహారాన్ని త్వరితంగా చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వం భూపట్టాలుఅందజేసిన 863 మందికి రాజీవ్ మెగా టౌన్షిప్ ఏర్పాటు నిమిత్తం వెంటనే లేఅవుట్ అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కే యం టి పి జోనల్ మేనేజర్ స్వామి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి, తాసిల్దార్లు నాగేశ్వరరావు రాజ్ కుమార్, మొహమ్మద్ ఇక్బాల్, రియాజుద్దీన్, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు బర్రె మృతి...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేటమండల కేంద్రంలో గురువారం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి బర్రె మృతి చెందింది. బచ్చన్నపేట గ్రామానికి చెందిన ఐలోని ఎల్లారెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద పిడుగు పడి సుమారు 70 వేల విలువగల బర్రె మృతి చెందింది. రైతు ఎల్లారెడ్డి విలపించుతూ... తనకు ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం చేయాలని అధికారులను కోరారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**

మండలంలోనిపాములపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు మహిళా సంఘాలలోని మహిళా టైలర్ల చేత కుట్టించిన ఏకరూప దుస్తువులను మాడ్గులపల్లి ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ పంపిణీ చేశారు. ఈసందర్భం గా అయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాల లోని టైలర్లను గుర్తించి స్వయం ఉపాధి కల్పించి విద్యార్థిని విద్యార్థి ల కొలతలు తీపించి ఏకరూప దుస్తువులు కుట్టించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల వారీగా మహిళా టైలర్ల ని మ్యాచింగ్ బ్యాచింగ్ చేసి మహిళలకు జీవనోపాధి కల్పించడంతో పాటుగా అదనపు ఆదాయం సమకుర్చాలనే ఉద్దేశ్యంతో ఏకరూప దూస్తుల కుట్టుపని అప్పజెప్పినట్లుఅయన తెలిపారు. మండలంలోని 40 ప్రభుత్వ పాఠశాలలతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల , కళాశాలలోని 1533 విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ఏకరూప దుస్తుల కుట్టు పనిని పూర్తి చేయాగ శుక్రవారం మండలంలోని అన్ని పాఠశాలలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ పుట్టల నాగయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి,గ్రామ సంఘం అధ్యక్షురాండ్లు అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ చైర్పర్సన్ దుర్గం లక్ష్మీ,యాతం మణెమ్మ విఓఏ లు యాదమ్మ,పావని సీఆర్పీ ఈపి ఆర్.ఉషా తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పుట్టగొడుగుల్లా ప్రైవేట్ స్కూల్స్




**మిర్యాలగూడ జూన్ 12 అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ అనుమతి, రిజిస్ట్రేషన్ లేని ప్రైవేట్ పాఠశాలలు హంగు, ఆర్భాటాలతో మిర్యాలగూడలో పుట్టగొడుగుల్లా ఈ ఏడాది ప్రారంభమయ్యాయి. ఇప్పటికే వంద వరకు చిన్న పెద్ద కార్పొరేట్ పాఠశాలలు ఉండగా కొన్ని మూత పడగా మరికొన్ని తెరుచుకున్నాయి. కొత్తగా ప్రారంభమైన కొన్ని పాఠశాలలు విశాల భవనాల్లో, ఇరుకు భవనాల్లో క్రీడా మైదానాలు లేకుండా, ఒకటి రెండు క్రీడా మైదానాలతో ప్రారంభమయ్యాయి. అనుమతుల కోసం విద్యాశాఖలో కొంతమంది దరఖాస్తు చేసుకున్నారని అయితే అనుమతులు రాలేదని తెలిసింది. అనుమతులు లేని పాఠశాలల గురించి మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్ ను అడగ్గా అనుమతులు లేని పాఠశాలలకు నోటీసులు జారీ ప్రక్రియ ప్రారంభించామని గురువారం వీకే కోగంటి ఇంటర్నేషనల్ స్కూల్ కు నోటీస్ ఇచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా అనుమతులు లేని పాఠశాలలకు నోటీసులు జారీ చేస్తామని సంతృప్తకర సమాధానం రాకుంటే శాఖపర, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎంఈఓ బాలునాయక్ హెచ్చరించారు.

## ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతాలలో సహాయక చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

నిన్న రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా ముంపు ప్రాంతలలో కలిగే సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో పర్యటించి, పరిశీలించి, సహాయక చర్యల్లో పాల్గొన్న పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ప్రజలు అందరు వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని అప్రమాత్రంగా ఉండలని, అత్యవసర పరిస్థితి తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దు అని,ప్రతి ఒక్కరు కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలని పిలుపునిచ్చిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. కురిసిన భారీ వర్షం నేపథ్యంలో చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లోని ముంపు ప్రాంతలలో కలిగే సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

## వైద్యుల నిర్లక్ష్యం... ప్రాణం బలి

### కుటుంబ సభ్యుల ఆందోళన

### కొంత ఫర్నిచర్ ధ్వంసం





**మిర్యాలగూడ, జూన్ 12:-అక్షిత ప్రతినిధి :**

వైద్యం కోసం హాస్పిటల్ కి వచ్చిన మహిళ మృతి చెందిన ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్లో జరిగింది. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు వెల్లడిస్తూ మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన చెవులపాటి జానకమ్మ (65) అనే మహిళ గత మూడు రోజుల క్రితం గుండెనొప్పితో జ్యోతి హాస్పిటల్ లో వైద్యం కోసం చేరారు. చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందారు. అయితే జానకమ్మ మృతికి డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ ఆమె కుటుంబసభ్యులు హాస్పిటల్ ఎదుట ఆందోళనకు దిగారు. అలాగే హాస్పిటల్లోని ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. గంట ముందు వరకు ఆరోగ్యంగా ఉన్న తమ తల్లిని వైద్యం కోసం ల్యాబ్ లోకి తమకు చెప్పకుండానే తీసుకువెళ్లి నిర్లక్ష్యంతో వ్యవహరించి సరైన వైద్యం చేయకుండా తమ తల్లి మృతికి జ్యోతి హాస్పిటల్ డాక్టర్లు కారణమయ్యారని మృతురాలి కుమారుడు రమేష్ ఆరోపించారు. అంతేగాక తమ తల్లి జానకమ్మ చనిపోయినప్పటికీ నిర్ధారించకుండా డాక్టర్లు జాప్యం చేశారన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ విషయంపై జ్యోతి హాస్పిటల్ ఎండీ డాక్టర్ మువ్వా రామారావు వివరణ ఇస్తూ జానకమ్మ మృతిలో డాక్టర్ల నిర్లక్ష్యం లేదన్నారు. ఆమెకు ఎంజియోగ్రామ్ చేసి స్టెంట్లు వేసేందుకు ల్యాబ్ లోకి తీసుక వెళ్తుండగా రెండోసారి ఆకస్మికంగా గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు తెలిపారు.

## రెవిన్యూ సదస్సులలో వినతుల వెల్లువ

### తోపుచర్ల లో 416 దరఖాస్తు లు స్వీకరణ

### తహశీల్దార్ సురేష్ కుమార్, నాయబ్ తహశీల్దార్ కత్తుల సైదులు

**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకోని వచ్చిన భూ భారతి పై రైతులకు అవగాహన కల్పించి పరిష్కారం కానీ రైతులభూ సమస్యలు తెలుసుకోని పరిష్కారించేందుకు నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులకు రైతుల నుంచి అనుహ్య స్పందన వస్తుంది. మాడ్గులపల్లి మండలంలోని తోపుచర్ల గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో రైతుల నుంచి 416దరఖాస్తులు, అదేవిధంగా కేశవపురం గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సు లో 10 దరఖాస్తులు స్వికరించడం జరిగిందని మాడ్గులపల్లి మండల తహశీల్దార్ సురేష్ కుమార్, నాయబ్ తహశీల్దార్ కత్తుల సైదులు తెలిపారు. మండలం లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో రైతుల నుంచి స్వికరించిన ప్రతి దరఖాస్తును ఆన్ లైన్ లో పొందు పర్చి క్షేత్రస్థాయిలో పరిశీలించిన పిదప పరిష్కారం మార్గం చూపనున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకొని రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ నాగయ్య, సీనియర్ అసిస్టెంట్ రమణశ్రీ,జూనియర్ అసిస్టెంట్ ఉపేందర్, నాగార్జు న, రికార్డు అసిస్టెంట్ చంద్రమౌళి పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 13 జూన్ 2025 పేజీలు : 8

## జనంసాక్షి ఎడిటర్‌పై కేసు ఎత్తివేయాలి



వార్త 8లో

# ఇక్కత్ ఉత్పత్తులు... గుర్తింపుకు చిహ్నం

## చేనేత అనేది ఒక కళ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కళ మాత్రమే కాదని, గుర్తింపుకు చిహ్నం అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి గ్రామం లో ఇక్కత్ చేనేత కార్మికులతో మాట్లాడటమే కాకుండా, పోచంపల్లి టూరిజం టెక్స్టైల్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. అంతేకాక చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను తెలుసుకున్నారు.



వార్త 2లో

## ఇటుక బట్టీలలో ఆకస్మిక తనిఖీలు



వార్త 8లో

## ఘనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



వార్త 8లో

## దుస్తుల పంపిణీ చేసిన కార్పొరేటర్ చామకూరి

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరం 19వ డివిజన్ జిపిఎస్ సంభానినగర్ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు ఏకరూప దుస్తులను 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పోలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని తల్లిదండ్రులకు ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం కలిగేలా బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి గౌరి ఉపాధ్యాయులు టి జీవన్ బి ఉష మీనా మరియు పాషా బాల శివరాం గణేష్ శ్యామల విజయలక్ష్మి పాల్గొన్నారు.



## ఖమ్మంలో సంతోష్ మారుతి షోరూం ప్రారంభించిన మంత్రి తుమ్మల

ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలలో కొన్ని దశాబ్దాలుగా వాహన రంగంలో కస్టమర్లకు విశిష్టమైన సేవలు అందిస్తూ వారి ఆదరణ చూరగొంటూ కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించినందుకు గాను మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ వారు ఇచ్చే ప్రతిష్టమైన పురస్కారం రాయల్ ప్లాటినం ప్రతి సంవత్సరం అందుకుంటూ తమ సేవలను ఇంకా మరింత మంది కస్టమర్లకు అందించాలనే ఉద్దేశంతో తమ విస్తరణలో భాగంగా అత్యాధునిక హంగులతో కూడిన నూతన సంతోష్ మారుతి షోరూంను ఖమ్మంలోని రాపర్తి నగర్ బైపాస్ రోడ్ లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు.



వార్త 3లో

## పూజ్య శ్రీ యారెడ్డిని సన్మానించిన కలెక్టర్



వార్త 8లో

# ఇక్కత్ ఉత్పత్తులు... గుర్తింపుకు చిహ్నం

## చేనేత అనేది ఒక కళ

## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**పోచంపల్లి, అక్షిత ప్రతినిధి :**

పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కళ మాత్రమే కాదని, గుర్తింపుకు చిహ్నం అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి గ్రామం లో ఇక్కత్ చేనేత కార్మికులతో మాట్లాడటమే కాకుండా, పోచంపల్లి టూరిజం టెక్స్టైల్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. అంతేకాక చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ టెక్స్ టైల్ పార్కు సమావేశ మందిరంలో నేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ చేనేత అనేది ఒక కళ అని ,ప్రత్యేకించి పోచంపల్లి ఇక్కత్ చీరలు, ఉత్పత్తులు ప్రపంచ ప్రసిద్ధిగాంచాయని ,ఇటీవల ప్రపంచ సుందరీ మణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరిగాయని తెలియడం సంతోషమని అన్నారు. పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను ఎలా తయారు చేస్తారో తాను స్వయంగా చూసి తెలుసుకున్నానని, గతంలో పోచంపల్లి చీరల పై పుస్తకాల్లో మాత్రమే చదివానని, ఇది తనకు మంచి అనుభవం అని అన్నారు. పోచంపల్లి గ్రామంలో చేనేతలో చాలామంది నిష్ణాతులు ఉన్నారని, ఆఫ్ సిల్క్, కాటన్ వంటి అన్ని రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారని ,భవిష్యత్తులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులకు మంచి అవకాశాలున్నాయని తెలిపారు. అయితే పోచంపల్లి ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యంతో పాటు ,మార్కెటింగ్ తీసుకువచ్చేందుకు అహ్మదాబాద్ లోని ఎన్ ఐటి, ఐఐటి సహకారంతో స్థానిక నేత కార్మికులు కలిసి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి మార్కెటింగ్,డిజైనింగ్ ,డయింగ్ అన్ని విషయాల్లో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.పోచంపల్లి చేనేత కార్మికుల తో మాట్లాడిన అనంతరం ఇక్కత్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంతేకాక నకిలీ ఇక్కత్ సమస్యను కూడా నేత కార్మికులు చెబుతున్నారని, ఈ రెండింటిని గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రస్తుతం పోచంపల్లి నేత కార్మికులు నేతతోపాటు, ఉత్పత్తి కలర్, మార్కెటింగ్, డిజైనింగ్ అన్ని వారే చూడడం వల్ల ఇక్కత్ ఉత్పత్తులను విస్తృతి చేసేందుకు అవకాశం లేదని తెలిపారు. మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించినట్లయితే చేనేత కార్మికులను కాపాడిన వారమవుతామని, ఇక్కత్ చేనేత వారసత్వంగా వస్తున్న ఒక కళ అని అన్నారు. హ్యాండ్లూమ్స్ కూడా హ్యాండీక్రాఫ్ట్ కోవలోకే వస్తాయని, అలాంటి పోచంపల్లి చేనేత ఉత్పత్తులలో భాగంగా దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డు పొందిన వారు కూడా పోచంపల్లి గ్రామంలో ఉండటం అభినందనీయమని అన్నారు.నేత కార్మికులకు ఉన్న సమస్యలు చాలా చిన్నవని, వాటిని సులభంగా పరిష్కరించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు బాగున్నాయని చెప్పారు. పోచంపల్లి ఇక్కత్ చీరలు తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా, దేశంలోని ప్రతి మూలకు తీసుకువెళ్లవచ్చని, కార్మికులు ఇలాగే పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు .రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ స్థాయి లాంటి వ్యక్తులు పోచంపల్లి ఉత్పత్తులను పరిశీలించేందుకు రావడం రెండవసారి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తూ ఆదుకుంటున్నదని, ముఖ్యంగా త్రిఫ్ట్ స్కీమ్, ఇన్సూరెన్స్ స్కీమ్, రుణమాఫీ, నేతన్న భరోసా, వంటి పథకాల ద్వారా సహకారం అందిస్తున్నామని తెలిపారు. అలాగే నేత కార్మికుల కోసం ప్రత్యేకించి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును ప్రతి సంవత్సరం ఇస్తున్నామని, ఇందులో భాగంగా 25 వేల రూపాయల నగదు, శాలువాతో సన్మానిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో చేనేతలు వివిధ రా ప్రాంతాలలో అభివృద్ధి చెంది ఉన్నాయని, పీతాంబరి చీరలు, ఆర్మూర్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు ప్రసిద్ధి అని తెలిపారు. టెస్కోద్వారా చేనేత మెటీరియల్ సేకరిస్తున్నామని, ఈ సంవత్సరం పోచంపల్లి రా మెటీరియల్ ను 6 కోట్ల రూపాయలతో సేకరిస్తున్నట్లు తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ



పోచంపల్లి గ్రామానికి ప్రపంచ సుందరి మణులు రావడం వల్ల పోచంపల్లి ఉత్పత్తుల అమ్మకాల మార్కెటింగ్ 30 శాతం పెరిగిందని, అంతే కాక ప్రపంచ వ్యాప్తంగా పోచంపల్లికి ప్రచారం వచ్చిందని ,రాష్ట్ర గవర్నర్ రాకతో పోచంపల్లి మరోసారి ప్రాచుర్యం పొందిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కు యాదాద్రి భువనగిరి జిల్లా కు త్రిఫ్ట్ పథకం కింద 90 కోట్ల రూపాయలు ఇచ్చిందని, అలాగే రుణ మాఫీ కింద ఆర్థిక సహాయం ఇవ్వనుందని, నేతన్న భరోసా,నేతన్న బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు . యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ గవర్నర్ లాంటి వ్యక్తులు నేతన్నలను ప్రోత్సహించడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఐఐటి, ఎన్ఐటి ద్వారా మరింత మెరుగైన విధంగా పోచంపల్లి ఉత్పత్తులను పెంపొందించుకునేందుకు అవకాశాలున్నాయని, పోచంపల్లిలో



దశాబ్దాల తరబడి చేనేత కార్మికులు ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా కార్మికులు చేనేత చీరల తయారీలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని , దీని ద్వారా ప్రతి నెల 15 నుండి 20 వేల వరకు వారు సంపాదిస్తున్నారని, అయితే మారుతున్న పరిస్థితుల దృష్ట్యా చేనేత కార్మికులు అదనపు ఆదాయానికై ప్రభుత్వానికి నివేదిస్తున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలోనే మార్కెటింగ్, డిజైనింగ్ వంటివి ఎలా అభివృద్ధి చేయాలో రాష్ట్ర గవర్నర్ సూచనల ను పరిగణలోకి తీసుకోవడం జరు గు తుందని తెలిపారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య మాట్లాడుతూ పోచంపల్లి చేనేత ఉత్పత్తులు బాగున్నాయని, అయితే మార్కెటింగ్ సరిగాలేదని, ఈ సమస్యను పరిష్కరిస్తే నేత కార్మికులు బాగుపడతారని, వ్యవసాయ రంగానికి సహకరించినట్లుగానే చేనేత రంగానికి కూడా ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. మరో పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్ మాట్లాడుతూ పోచంపల్లి గ్రామం ఇక్కత్ కు మాత్రమే ప్రసిద్ధి కాదని, ఇది నాలుగు రకాల సబ్జెక్టులతో ముడిపడి ఉందని నేత, డయింగ్, కలర్ అన్నిరకాల పరిజ్ఞానం ఉన్న కార్మికులు ఇందులో ఉన్నారని, అయితే వీరి కోసం అదనంగా ఏం చేయగలమో ఆలోచించాల్సిన అవసరం ఉందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని ,ఇక్కత్ పరిజ్ఞానాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు.అంకం పాండు మాట్లాడుతూ ప్రభుత్వం నేత కార్మికుల కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల వల్ల నేత కార్మికులకు ఆత్మస్థైర్యం తో పాటు, జీవన ప్రమాణాలు పెరిగాయని, త్రిఫ్ట్ పథకం వల్ల తనాకు రెండు లక్షల 15 వేల రూపాయలు వచ్చాయని, పిల్లల చదువుకు వినియోగించానని,అయితే నేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు .భారత గగన అనే నేత కార్మికు రాలు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి తాను మగ్గం నేస్తున్నానని, చిన్నప్పుడే తన భర్త చనిపోతే నలుగురు పిల్లల్ని చేనేత పైన ఆధారపడి బ్రతికించుకుంటున్నానని, ప్రభుత్వం త్రిఫ్ట్ పథకాన్ని పెట్టడం బాగుందని అయితే చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గుర్రం హేమలత మాట్లాడుతూ తాను ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకంలో చేరి 36 నెలలు రెండు వేల రూపాయల చొప్పున చెల్లించామని, రెండు లక్షలు వచ్చాయని, దీని ద్వారా ఇళ్లు నిర్మించుకున్నని, తమకు చాలా సంతోషంగా ఉందని, మళ్ళీ తిరిగి పొదుపు చేస్తామని తెలిపారు.మరో నేత కార్మికురాలు శశికళ మాట్లాడుతూ చేనేత బీమా పథకం వల్ల చేనేత కార్మికులకు న్యాయం చేకూరుతుందని ,తన భర్తకు పక్షవాతం వస్తే తినడానికి కూడా తిండి లేకుండేదని, ఇప్పుడు చేనేత వల్ల భరోసా వచ్చిందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని కోరారు.తడక రమేష్ మాట్లాడుతూ చేనేతకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయడం సంతోషమని మార్కెటింగ్ రంగంలో 600 మంది పోచంపల్లిలో ఉన్నారని, వారికి కూడా జియో ట్యాగింగ్ ఇవ్వాలని, వారికి గుర్తింపు ఇవ్వాలని, నకిలీ ఇక్కత్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నకిలీ ని అరికట్టాలని, పోచంపల్లి లో యార్న్ డిపో ఏర్పాటు చేయాలని, కల్యాణలక్ష్మి పథకం కింద ప్రభుత్వం లక్ష పదివేల రూపాయలు ఇస్తున్నదని, దానితోపాటు,ఒక పోచంపల్లి చీర,దోతిని ఇస్తే బాగుంటుందని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఉపేందర్, భాగ్యలక్ష్మి, యాదగిరి అనే నేత కార్మికులకు నేతన్న రుణాల కింద 5 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. నేతన్న పొదుపు పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లా మొత్తానికి రెండు కోట్ల పదిహేను లక్షల 25 వేల రూపాయల చెక్కును నేత కార్మికులకు అందజేశారు. అంతకుముందు పార్కులో ఏర్పాటు చేసిన పోచంపల్లి ఇక్కత్ పట్టు వస్త్రాలను రాష్ట్ర గవర్నర్ పరిశీలించడమే కాకుండా, నేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను, జీవన విధానాలను, ఇక్కత్ ఉత్పత్తుల తయారీలో వారుఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి ఆకాంక్ష యాదవ్ వందన సమర్పణ చేయగా, రాష్ట్ర గవర్నర్ ఓఎస్ డి భవాని శంకర్ ,ల్మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు ,ఇతర అధికారులు పాల్గొన్నారు .



# బాయ్స్ హై స్కూల్‌లో విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పుస్తకాలు పంపిణీ.....

## ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావాలి.....

## జిల్లాస్థాయి బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ గా ఎంపిక కావడం అభినందనీయం.

కోదాడ అక్షిత ప్రతినిధి





జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ యందు గురువారం పాఠశాల పున ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం చేత అందించే ఉచిత పుస్తకాలు, దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా




సూర్యాపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీ వంగవీటి రామారావు పాల్గొని మాట్లాడుతూ, పూర్వ విద్యార్థిగా పాఠశాల విద్యాభివృద్ధికి గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేసి పాఠశాలను రాష్ట్రస్థాయిలో ది బెస్ట్ స్కూల్ గా నిలపాలని కోరారు. కోదాడ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్ర రావు మాట్లాడుతూ కోదాడ బాయ్స్ హై స్కూల్ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అనేక విద్యా సంబంధ కార్యక్రమాలు నిర్వహించడం జిల్లా స్థాయిలో ది బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ గా ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాఠశాల ప్రారంభం రోజున నూతన అడ్మిషన్లు చేయడం జరిగింది. పాఠశాల విద్యాభివృద్ధిని ప్రగతిని జిల్లా స్థాయిలో నిలిపిన విద్యార్థులు ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు ఇదే స్ఫూర్తితో రానున్న విద్యా సంవత్సరంలో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయుల అంకితభావంతో కృషి చేయాలని కోరారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ సీనియర్ ఉపాధ్యాయురాలు వి. మీనాక్షి పాఠశాలలో జరిగిన విద్యాసంబంధ కార్యక్రమాలు రిజల్ట్స్ ప్రత్యేక వసతులు సౌకర్యాలు గురించి తెలియ చెప్పడం జరిగింది. అనంతరం ఓపెన్ టాప్ జీప్ పై జిల్లాస్థాయి టాపర్స్ నిలిచిన విద్యార్థులు కరపత్రం ,ఫ్లెక్సీ , ప్లే కార్డ్స్ వాయిస్ రికార్డు, టూ వీలర్స్ బైకులతో పాఠశాల నుండి ఖమ్మం క్రాస్ రోడ్డు ,రంగా థియేటర్ సెంటర్ మీదుగా భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించినారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో సంతోష్ మారుతి షోరూం ప్రారంభించిన మంత్రి తుమ్మల

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలలో కొన్ని దశాబ్దాలుగా వాహన రంగంలో కస్టమర్లకు విశిష్టమైన సేవలు అందిస్తూ వారి ఆదరణ చూరగొంటూ కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించినందుకు గాను మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ వారు ఇచ్చే ప్రతిష్టమైన పురస్కారం రాయల్ ప్లాటినం ప్రతి సంవత్సరం అందుకుంటూ





తమ సేవలను ఇంకా మరింత మంది కస్టమర్లకు అందించాలనే ఉద్దేశంతో తమ విస్తరణలో భాగంగా అత్యాధునిక హంగులతో కూడిన నూతన సంతోష్ మారుతి షోరూంను ఖమ్మంలోని రాపర్తి నగర్ బైపాస్ రోడ్ లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఆటోమొబైల్ రంగంలో ఎంతో అనుభవం కలిగినటువంటి సంతోష్ మోటార్స్ వారు ఇప్పుడు మన ఖమ్మం కు విచ్చేయడం ఆనందకరంగా ఉందంటూ చెబుతూ మారుతి సుజుకి వారు భారత దేశ ప్రజల అవసరాలకు తగినట్లుగా తమ వాహన శ్రేణిని అభివృద్ధి చేసుకుంటూ నాణ్యమైన సేవలను అందిస్తున్నారని ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ కల్పనకు కూడా ఈ షోరూం దోహదపడుతుందని అన్నారు. స్థానిక ప్రజలు సంతోష్ మారుతి వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు. సంతోష్ మారుతి ఎండి చుక్కపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ సంతోష్ మారుతి సేవలను ఖమ్మం ప్రజలకు అందించే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందని మారుతి సుజుకి వారు అత్యున్నత పురస్కారమైనటువంటి రాయల్ ప్లాటినంతో సత్కరించి తమ బాధ్యతలను మరింత పెంచిందని ఈ షోరూం ద్వారా అన్ని మారుతి కార్ల విక్రయాలు తో పాటు డ్రైవింగ్ స్కూల్ సర్వీస్ బాడీషాప్ సేవలను నాణ్యతతో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ చుక్కపల్లి కృష్ణ ప్రసాద్ సంతోష్ మారుతి సిఈఓ గుంటుపల్లి శ్యాం కుమార్ సర్వీస్ జిఎం సూర్య బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ స్థానిక పుర ప్రముఖులు వినియోగదారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత..

నంగునూర్, అక్షిత ప్రతినిధి:

రంగదాం భాను నంగునూరు మండలం తిమ్మాయిపల్లి ,భాషా గూడెం గ్రామానికి చెందిన చెట్టబోయిన గణేష్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ లి3వ తారీకున మరణించారు వారిది నిరుపేద కుటుంబం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగధాం భాను మిత్రులందరి సహకారంతో 50 కిలోల బియ్యం 800 నగదును మృతుని కుటుంబానికి అందజేసారు. ఈ కార్యక్రమంలో రంగధాం భాను జంగిటి సంజీవ్ కలకుంట్ల యాదగిరి జంగిటి కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

మరిపెడ అక్షిత ప్రతినిధి:-

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని వీరబోయిన మురళి కి చెందిన పాడి గేదె బుధవారం మేతకు వెళ్లి గాలికి తెగిపడిన విద్యుత్ వైర్లకు తగిలి చనిపోవడం జరిగింది. గేదె విలువ సుమారు 80000/- ఉంటుందని ప్రభుత్వం అదుకోవాలని మురళి కోరుతున్నారు.



# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం..

## గచ్చిబౌలి డివిజన్ ని రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గచ్చిబౌలి డివిజన్ 4.51 కోట్లతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొని శంకుస్థాపన చేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 4.51 కోట్లతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ,వాటర్ పైప్ లైన్ పనుల పనులకు ఈ రోజు గౌరవ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మొదటగా ఎన్టీఆర్ నగర్ మరియు గోపనపల్లి తండా లో రూ. 78.50 లక్షలతో సీసీ రోడ్లు, తాజ్ నగర్ మరియు గోపనపల్లి తండా లో రూ. 73.00 లక్షలతో సీసీ రోడ్లు, గోపనపల్లి తండా లో రూ. 90.00 లక్షలతో సీసీ రోడ్లు, నానక్ రామ్ గుడా లో గల జన చైతన్య కాలనీ లో రూ. 80.00 లక్షలతో మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు,నానక్ రామ్ గుడా లో గల జన చైతన్య కాలనీ రూ. 85.00 లక్షలతో భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు , ఖాజాగుడ కుమ్మరి బస్తీ లో రూ. 45.00 భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తూ కాలనీలలో ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలికమైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతీ గడపకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నాని పేర్కొన్నారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు



కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు,భూగర్భ డ్రైనేజి పైప్ లైన్, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతీ కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం నరేందర్ రెడ్డి, డీఈ విశాలాక్షి, ఏ ఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుల శివ సింగ్, సీనియర్ నాయకులు రాజు, సుమన్, రమేష్, రంగస్వామి, రాజు, శ్రీను, యాదయ్య, నర్సింగ్ రావు, అరుణ్ గౌడ్, కృష్ణ, నాగరాజు, వేణు, వెంకటేష్, భారతి బై, నిర్మల, గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, లోకేందర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,జిహెచ్ఎంసిఅధికారులు , కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క ను కలిసిన జుమ్మిలాల్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనం కోసం వచ్చిన రాష్ట్ర మంత్రి సీతక్క ను గురువారం నాడు మేడారం దేవాలయం లో పూజ కోసం వెళ్లిన తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దరవతూ జుమ్మి లాల్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సామెల్ అన్న నియోజకవర్గం తిరుమలగిరి మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనగానే మంత్రి సీతక్క పేరు అడిగారు జుమ్మి లాల్ నాయక్ అని చెప్పగా జిమ్మీ జిమ్మీ అని సీతక్క ఆప్యాయతగా మన దళిత ఎమ్మెల్యే సామెల్ అన్న పిలిచినట్టు అదేవిధంగా పలకరించారు. అక్కడున్న వాతావరణం హాస్య సన్నివేశంగా మారింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూగులోతు భాస్కర్ నాయక్, సంత్ సేవాలాల్ కమిటీ తిరుమలగిరి మండల అధ్యక్షులు బానోతు రాములు నాయక్ వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



# స్నేహం కోసం ఆర్థిక సహాయం....

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామానికి చెందిన తాళ్ళపల్లి భుమయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య, పిల్లలు ఒంటరి కావడంతో వారిని ఆదుకునేందుకు భుమయ్య చిన్ననాటి స్నేహితులు 20,000 ఆర్థికంగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. నంగునూరు మండలం నర్మేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 1995-1996 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు రూ. 20,000 సేకరించి ఆర్థిక సహాయాన్ని భుమయ్య కుటుంబానికి బుధవారం అందజేసారు. బాధితుడి కుటుంబానికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు నాగరాజు, సంతోష్, మంజుల, బోంగోని శ్రీశైలం గౌడ పాల్గొన్నారు.



# ఆధునాతన ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో మరో కీలక ఘట్టం

## -హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో ఒకేసారి రెండు మోకాలి చిప్పల మార్పిడి శస్త్రచికిత్స

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రి అధునాతనమైన ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో మరో కీలక ఘట్టానికి నాందీ పలికింది. ఖమ్మం జిల్లాలోని ఎన్కూరు ప్రాంతానికి చెందిన తుమ్మ నాగమణి కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన ఆస్టియో ఆర్థరైటిస్ రుమటాయిడ్ ఆర్థరైటిస్ లతో బాధపడుతోంది. చాలాకాలంగా ఆమెకు అడుగు తీసి అడుగు వేయడం కూడా కష్టతరమైపోయింది. కనీసం తన పనులు తాను చేసుకోలేని స్థితికి రోగి చేరుకుంది. నిపుణులైన హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్యబృందం ఆమెకు రెండు మోకాళ్లకూ ఒకేసారి మోకాలి చిప్పల మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి ఓ సరికొత్త జీవితాన్ని ప్రసాదించింది. తుమ్మ నాగమణి తీవ్రమైన మోకాలి నొప్పి నడవడంలో తీవ్రస్థాయి ఇబ్బందులు మోకాళ్ల జాయింట్లు పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. వీటివల్ల ఆమె పూర్తిగా మంచానికే అంకితమైన పరిస్థితి. విస్తృతమైన వైద్య పరీక్షలు క్లినికల్ మూల్యాంకనం మరియు రేడియాలజికల్ పరిశీలనల అనంతరం ఆమెకు ఎండ్-స్టేజ్ ఆస్టియోఆర్థరైటిస్ ఉందని వైద్యులు నిర్ధారించారు. దీనికి తోడు ఆస్టియోపోరోసిస్ అంతకు ముందు చేసిన కుడి మోకాలిచిప్ప మార్పిడి ఆమె పరిస్థితిని మరింత దిగజార్చాయి. హైదరాబాద్ మలక్ పేట్ యశోదా ఆసుపత్రి ఆర్థోపెడిక్ బృందం సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రమణ్యం నాయకత్వంలో జనవరి 25 -2025 న రోగికి విజయవంతంగా ఎడమ మోకాలి సంపూర్ణ మార్పిడి శస్త్ర చికిత్స చేసింది. అత్యాధునిక శస్త్రచికిత్సా పద్ధతులు క్రమబద్ధమైన శస్త్రచికిత్స తర్వాతి చికిత్స (ఫిజియోథెరపీ) కారణంగా తుమ్మ నాగమణి పరిస్థితి క్రమక్రమంగా మెరుగయ్యింది. ఆమె అతి తక్కువ సమయంలోనే తిరిగి చక్కగా నడవగలిగారు. కేవలం మూడు రోజుల్లో రోగి పూర్వ స్థితితో పోలిస్తే చాలా మెరుగైన కదలికలతో నడవగలిగే స్థాయికి చేరుకుని ఆసుపత్రినుండి డిశ్చార్జ్ అయ్యి పూర్తి స్వాతంత్ర్యంతో తన పనులు తాను చేసుకోగలిగే స్థితిలో ఇంటికి తిరిగి వెళ్లారు. హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ హెడ్ కె శ్రీనివాసరెడ్డి శ్రీనివాస్ చిదుర తెలిపారు. నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు మరో చక్కటి ఉదాహరణ. హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదురలు ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.



# చదువుతోనే సమాజంలో గౌరవం...!

**ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ టీచర్లు, నాణ్యమైన విద్య...!!**

**తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్...!!!**

**కలెక్టర్ చేతుల మీదుగా ఎర్రకుంట తండా మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం...!!!!**

**టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్,**

**పంపిణీ చేసిన కలెక్టర్...**

**విద్యార్థుల నమోదు పైన ప్రత్యేక దృష్టి....**

**విద్యారంగంలో జిల్లా ముందంజ....**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బడి బాట కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం లో జనగామ మండలం ఎర్రకుంట తండా మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను... గురువారం కలెక్టర్ పునః ప్రారంభించారు. అనంతరం పిల్లలతో, తల్లిదండ్రులతో... కలెక్టర్ కాసేపు ముచ్చటించి విద్య ప్రాధాన్యత ను, పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి వారికి తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పాఠశాలల్లో వసతులు, పౌష్టికాహారం, మెరుగైన విద్య ను అందిస్తుందన్నారు. జిల్లాలో 0 శాతం నమోదు ఉన్న 75 స్కూల్ లకు సంబందించి బడి బాట లో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను అవగాహన పరిచి.. చైతన్యం తీసుకవస్తు ఆ యా పాఠశాలల పునః ప్రారంభానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ పాఠశాలకి 28 మంది విద్యార్థులను వచ్చేలా కృషి చేసిన రేష్మ టీచర్ ను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. విద్యార్థుల భవిష్యత్



తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మీదనే ఆధారపడి ఉందన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని..విద్యార్థులు బాగా చదివి మంచి స్థానంలో నిలబడాలన్నారు. ప్రభుత్వం ప్రతీ విద్యా సంవత్సరంలో... ప్రతి విద్యార్థి పై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేసి యూనిఫార్మ్, పౌష్టికాహారం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ అందిస్తుందన్నారు. తమ పిల్లలు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు వచ్చేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. ప్రి ప్రైమరి విద్య కి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని.. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ పాఠశాలలో చేర్పించాలన్నారు. గత పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా కి మూడవ స్థానం లభించిందని.. ఇలాగే మన జిల్లా విద్యా రంగం లో ముందంజలో ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్ అందించారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీఓ లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు కూడా వారి వారి పరిధిలో గల పాఠశాల లను గురువారం సందర్శించారు. ఈ కార్యక్రమం లో డి ఈ ఓ భోజయ్య, డి. డబ్ల్యూ. ఓ. ఫ్లోరెన్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






# జిల్లా లో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జిల్లాలోని ఖిలా వరంగల్ మండలం గుంటూరు పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బడిబాట కార్యక్రమానికి



హాజరైనారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. గురువారం పాఠశాలలు పున: ప్రారంభం అవుతున్న వేళ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బడి వయసు గల ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలో ఉండాలని, ప్రభుత్వ బడులను అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి విద్యార్థిని పాఠశాలలలో చేర్పించాలని, బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా బడిలో చేరిన వారికి అడ్మిషన్ ఫారం అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన అందించాలని, వార్షిక పరీక్షలను ఉత్తమ ఫలితాలు సాధించిన కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్, పుస్తకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వర్ రావు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాదం అత్యంత బాధాకరం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**



అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేరుకొంటూ అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం ఏ1171 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని మహాదేవుని శ్రీనివాస్ తెలిపారు. చనిపోయిన విమాన ప్రయాణికులకు కాంగ్రెస్ పార్టీ తరపున తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. మృతి చెందిన వారి ఆత్మలు శాంతించాలని ఆయన భగవంతుని కోరారు.

# ఎన్ని సార్లు సందర్శించిన పరిష్కారం నోచుకోలేని ప్రభుత్వ పాఠశాలలు..





## బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరుగుతున్న వరద భీభత్సంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మదినగూడ ప్రభుత్వ పాఠశాలలో వరద నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారాని తెలుసుకుని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ స్థానిక నాయకులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ఎన్ని సార్లు పాఠశాలను సందర్శించిన పరిష్కారం కాకపోడం సిగ్గు చేటు అన్ని అన్నారు. వరద ప్రభావితం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్ని అన్నారు. రాష్ట్రంలో ఈ రోజే మొదలైన స్కూళ్లకు రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతామన్న రాష్ట్ర ప్రభుత్వం మాటలతో చెప్తుంటే దానికి భిన్నంగా మదినగూడ లో డ్రైనేజీ నీళ్ల మధ్యల విద్యార్థులు గడపాల్సిన దుస్థితి వచ్చింది ఈ సమస్య కాదు బస్తీల్లో కూడా చిన్న వర్షాలు కురిస్తే మొత్తం నీటిమయం అయి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్ని అన్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు మేలుకొని ఇలాంటి సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అన్నారు. లేని పక్షంలో ప్రజలే మీకు బుద్ధి చెపుతారు అన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , బిజెపి నాయకులు సురేష్ కురుమ , కేవీ , కుమార్ , శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు

**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:-**



ప్రజా సమస్యల కోసం నిరంతరం శ్రమిస్తూ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ అనతీ కాలంలోనే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన దళిత ఎమ్మెల్యే ప్రజా బాంధవుడు మందుల సామెల్ ను విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి పట్టణ ఉపాధ్యక్షులు చింతకాయల సుధాకర్ హెచ్చరించారు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు దళితుడు ను చూసి ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు తుంగతుర్తి నియోజకవర్గంలో నిత్యం ప్రజా సమస్యల కొరకు, తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ఎమ్మెల్యే మందుల సామేలును బ్లాక్ మెయిల్ చేయాలని కొంతమంది కుట్రలు కొనసాగిస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుండి 40 సంవత్సరాలుగా ప్రజా సేవే లక్ష్యంగా తెలంగాణ తల్లి తాండ్లటను చూసి, తెలంగాణ ప్రజల బానిస సంకెళ్లు తెంచడానికి, స్వరాష్ట్ర సాధన కొరకు ముందుండి కలబడి నిలబడి పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించడం కొరకు నిస్వార్థంగా నిజాయితీగా పనిచేసిన దళిత బిడ్డ ఎమ్మెల్యే మందుల సామెలు అని కొనియాడారు.కల్పిత వీడియోలు సృష్టించడం కాదు ఎమ్మెల్యే ఎక్కడ అవినీతి చేసినారో కుట్ర దారులు నిరూపించాలని దానికి బహిరంగ చర్చకు సిద్ధమేనని సవాల్ విసిరారు. ప్రత్యర్థులు, కుట్ర దారులు, ఎవరైనా నమ్మక ద్రోహులు ఉంటే ఎన్ని కుట్రలు చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్ ను ప్రజలలో అబసుపాలు చేయాలని కోటి ప్రయత్నాలు చేసినా సామెల్ ను ఏమీ చేయలేరని అన్నారు. తుంగతుర్తి ప్రాంతం అభివృద్ధి కొరకు కొన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుస్తుంటే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక దళిత ఎమ్మెల్యేగా, ప్రజా ఉద్యమ నాయకుడిగా రాష్ట్ర రాజకీయాలలో ఉక్కు క్రమశిక్షణ కలిగిన,ఒక కమిటి మెంట్ గల ఎమ్మెల్యే మందుల సామెల్ అని కొనియాడారు. ఎంతోకాలంగా తిరుమలగిరి మండల విద్యార్థులు ఎదురు చూస్తున్న జూనియర్ కళాశాల తో పాటు తోండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసిన ఘనత ఏం ఎల్ ఏ కే దక్కిందని అన్నారు.

# విద్య సామాన్యులకు చేరువలో ఉండాలి

**మిర్యాలగూడ, జూన్ 12 అక్షిత ప్రతినిధి :**

ప్రైవేటు విద్యా సంస్థలు విద్య సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలో నవజీవన్ స్కూల్ శ్రీవాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థులు విద్యను అభ్యసించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, పందిరి అనిత,



బల్గూరి శీను, కాంగ్రెస్ నాయకులు శరత్, పర్వేజ్, నిర్వాహకులు సోమగాని శ్రీను, కరస్పాండెంట్ సోమగాని భవ్య, కుంచకూరి సాయి ప్రసాద్, కిషోర్, జిల్లేపల్లి వాసు, యాద మల్లికార్జున్ పాల్గొన్నారు.

# ఆనాధలకు చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆపన్న హస్తం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

గురువారం చిల్పకుంట్ల గ్రామం లో ఇటీవల కాలంలో పంతం పరశురాము సుభద్ర ఆకాల మరణ వార్త సోషల్ మీడియా ద్వారా విని వాళ్ళ యొక్క స్థితి గతులు చూసి హృదయం కలిచివేశిందని చిన్న తనంలో నే తండ్రి పంతం పరశురాములు ఏడు సంవత్సరం క్రితం కోల్పోయినా బాధ నుండి కోలుకోక ముందే ఇటీవల తల్లి పంతం సుభద్ర కామెర్లు, విపరీత జ్వరం తో వైద్యం చేయించుకొనే స్థోమత లేక మరణించడం చాలా బాధాకరం అనీ వారికీ ఇద్దరు కుమారులు పంతం సవీన్, పంతం మహేష్, కుమార్తె పంతంశ్రావణి,ఆనాథలుగామిగిలిపోయారని, ఇప్పటి వరకు వారికీ సొంత జాగా, ఇల్లు లేకపోవడం తో ముగ్గురు సొంత ఇల్లు లేక చదువు కునే స్థోమత లేక తీవ్ర ఇబ్బందులు పడటంతో సి. డబ్ల్యూ. సి, ఐ. సి. డి. యస్ కమిటీలు పర్మిషన్ ఇస్తే పిల్లలను చదివించడానికి మేము ముందుకు వస్తాము అనీ తెలియపర్చినారు. అనంతరం చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు, ప్రధాన కార్యదర్శి జాటోత్ శేఖర్,వారికుటుంబనికి నెలకు సరిపోనునిత్యావసరసరుకులు,పిల్లలకు బట్టలు, దుప్పట్లు పంపిణి చేశారు. ఇప్పటి వరకు వారి పెద్ద నాన్న పంతం నగేష్ సునీత దంపతులు కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే రెండు సార్లు సామాజిక సేవా అవార్డు గ్రహీత దుర్గం ప్రభాకర్, బోనగిరి లింగయ్య, నకిరేకంటి సైమన్, పిట్టల సామెల్, అమ్మమ్మ గుండెల్లి సర్వమ్మ, పంతం యాకయ్య, బొజ్జ వీరాస్వామి పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం.

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్, రామయ్య నగర్ తదితర బస్తీల్లో తెల్లవారుజామున 15 సెంటిమెటర్ల రికార్డు స్థాయిలో కురిసిన వర్షంకి ఇళ్లలోకి వరద నీరు చేరడంతో తినడానికి తిండి లేక, తాగడానికి నీరు లేక బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హుటాహుటిన వరద ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు. వరద బాధిత కుటుంబాలకు బియ్యం, సరుకులు, ఇంటి సామాగ్రి కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని, అందుకు శాయశక్తుల కృషి చేస్తున్నామని అన్నారు. ఆపద్భాందవుడి లా ఆదుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కి ప్రజలు ధన్య వాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రాకేష్, పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

100 రోజుల ప్రణాళికలో భాగంగా 11వ రోజు సూర్యాపేట పట్టణంలోని 11వ వార్డు రాయిని గూడెం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరు ఆయిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న వర్షా కాలము దృష్ట్యా శిధిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా వున్న ఇండ్లలో ప్రజలు నివసించ కుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లి నివ సించాలి అని అన్నారు, తమ ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాలి అని .. అదే విధంగాగృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోనిచెత్తనుతడి ,పొడి,హానికర మయిన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహానాలకు ఇవ్వాలి అన్నారు,వీధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని పెంపుడు కుక్కల మెడకు బెల్ట్ లు, టీకాలు వేయించాలి అన్నారు, వార్డు లో మున్సిపాల్టీ సరఫరా చేయు నీటి ని టెస్టింగ్ చేయించుట జరిగింది.నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించుట జరిగింది.మరియు చిరు వ్యాపారాలు చేసుకొనే వారికీ గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘులు చేయుటకు ప్రతి పాదనలు తీసుకోవడం జరిగింది,మరియు వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం తో పాటు రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకొనిశిధిలావస్తలో కూలి పోవడానికి సిద్ధంగా వున్న భవనాల వారికీ నోటీసు లు జారీచేయుట జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కిరణ్ ,డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ , యాదగిరి ,టీఎంసీ శ్వేత,వార్డ్ అధికారి నరేష్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

# సామెతలతో హితబోధ శతకం పుస్తకావిష్కరణ




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సామెతలతో పద్యాలనేది ఎవరు చేపట్టని కొత్త ప్రక్రియగా తేలికైన పదాలతో 102 సామెతలతో చక్కటి పద్యాలను ఆటవెలదిలో రచయిత రాసినట్లు కార్యక్రమ అధ్యక్షులు, అష్టావధాని శ్రీ కాటేపల్లి లక్ష్మీనరసింహమూర్తి తెలిపారు. బుధవారం స్థానిక విద్యానగర్ కాలనీ వరసిద్ధి వినాయక దేవాలయంలో భాషా ప్రవీణ వారణాసి ఆంజనేయులు రచించిన సామెతలతో హితబోధ శతకము పుస్తకావిష్కరణ కవులు, కళాకారులు, తెలుగు భాష ప్రవీణుల, పండితుల హర్షధ్వానాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృగశిర కార్తె పూర్ణిమలో ఏరువాక సాగుతున్నట్లుగా సామెతలతో హితబోధ శతకం అజరామర కీర్తిని పొందినట్లు కొనియాడారు.కార్యక్రమంలో గౌరవ అతిథులు తడకమళ్ళ రామచంద్రరావు, తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపకులు పులి కృష్ణమూర్తిశర్మ, వారణాసి కోటేశ్వరశర్మ, శ్రీధరశర్మ, నందికొండ చంద్రయ్య, పుల్లభట్ల లక్ష్మీనారాయణశర్మ, లక్ష్మీ నరసయ్య, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

# ఫలించిన సీఐటియూ పోరు

### మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంపుదల సీఐటీయూ హర్షం

**మిర్యాలగూడ జూన్ 12:అక్షిత ప్రతినిధి :**

– మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనాల బకాయిలు చెల్లించడం పట్ల సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సిఐటియు పోరాట ఫలితంగా అధికారులు దిగివచ్చి పెంచిన వేతనాల బకాయిలు మంజూరు చేశారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని ఎన్నో ఏళ్లుగా సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని కానీ కొన్నాళ్లపాటు పెంచిన వేతనాలు అమలు చేయలేదని ఆరోపించారు. పెంచిన వేతనాలు బకాయిలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళన చేశామని గుర్తు చేశారు. సంబంధిత మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేశామని స్థానిక సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు స్థానిక ఎమ్మెల్యేకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశామని చెప్పారు. పెంచిన వేతనాల బకాయిలు చెల్లించేలా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చామని తెలిపారు. దాని ఫలితంగా పెంచిన వేతనాల బకాయిలు మంజూరు చేశారని చెప్పారు. మున్సిపల్ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పెంచిన వేతనాల బకాయిలు మంజూరు చేసినందుకు అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, తేలుకుంట్ల పాపిరెడ్డి, గుణగంటి రామచంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకన్న ఉన్నారు.



# తుంగతుర్తి మండల స్థాయిఉత్తమ ప్రాథమిక పాఠశాలగా-మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటి



**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి..**

2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచినందుకు,నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు, మంచి ఫలితాలు సాధిస్తు,విద్యార్థుల సర్వతోముఖాబివృద్ధికి..కృషి చేసి ప్రథమ స్థానంలో నిలిచినందున తుంగతుర్తి మండలంలో ఉత్తమ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలగా వెంపటి ప్రాథమిక పాఠశాల ఎంపికై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ , జిల్లా విద్యాశాఖ అధికారి కే.అశోక్ గార్లచేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామా నర్సమ్మ అవార్డు అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఈఅవార్డురావడం చాలా సంతోషంగా ఉందని తమపై మరింతబాధ్యత పెంచిందని, పాఠశాల ఉపాధ్యాయ బృందం సమన్వయ,సమిష్టి కృషికి నిదర్శనమని, విద్యార్థుల తల్లిదండ్రులసహకారం,గ్రామ ప్రజల సహకారం, యువజన సంఘాల సహకారం,దాతల సహకారంతో.. ముందుకెళుతున్నామని, జిల్లా విద్యాశాఖ అధికారిగారి, మండల విద్యాశాఖ అధికారి గారి ఆదేశానుసారం అన్ని రకాల విద్యా కార్యక్రమాలను అమలు చేస్తున్నామని... పాఠశాలను మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తానన్నారు..ఇట్టి కార్యక్రమంలో వేదిక మీదమండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, పాఠశాల ఉపాధ్యాయబృందం పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, నిమ్మన బోయిన నవీన, బండారు భవాని, జీడిఅనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రమ్,గుండ్ల ఆంజనేయులు, మాలోతు కృష్ణ లుపాల్గొన్నారు.



## బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ఇటుక బట్టీలలో ఆకస్మిక తనిఖీలు

**- నిర్వహించిన లేబర్ ఆఫీసర్ ప్రవీణ్ చంద్ మరియు లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రామన్నపేట మండలంలోని ఇటుక బట్టీలలో లేబర్ ఆఫీసర్ ప్రవీణ్ చంద్ మరియు లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని కొమ్మాయిగూడేం గ్రామంలో గల బాలాజీ బ్రిగ్స్ (బీబీసీ) ఇటుక తయారీ కేంద్రం ను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేయగా అక్కడ 15 మంది వలస కూలీలు ఉన్నట్లు, వారి కుటుంబాలలో (04) నలుగురు పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. వారి తల్లిదండ్రులకు మాట్లాడి పిల్లలను పాఠశాలకు పంపించి, పెద్దలు పనులు చేసుకోవాలని సూచించారు. అనంతరం వారికి బాల కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు.

## ఘనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యేని కలిసి ఆశీస్సులు పొందిన చింతకుంట్ల వెంకన్న**

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి..**

తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తన జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసంలో ఆయనను కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు. తెలిపారు ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు నల్లు రామచంద్రారెడ్డి, కలకోట్ల మల్లేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, పాల్వాయి నాగరాజు, తడకమల్ల పరశురాం తదితరులు శాలువాతో సన్మానించి వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పూజ్య శ్రీ యారెడ్డిని సన్మానించిన కలెక్టర్

తిరుమలగిరి / జాజిరెడ్డిగూడెం , అక్షిత ప్రతినిధి:-
ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షలో జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన దుంపల పూజ్య శ్రీయారెడ్డిని జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ గురువారం నాడు జిల్లా కేంద్రంలోని తన ఛాంబర్ లో సన్మానించారు. తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన దుంపల మురళీధర్ రెడ్డి. లక్ష్మీ ప్రియ దంపతుల కూతురైన శ్రియా రెడ్డి జాజిరెడ్డి గూడెం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పదవ తరగతిలో 567 మార్పులు సాధించి మండలంలో ప్రథమ స్థాయిలో జిల్లాలో ద్వితీయ స్థాయిలో ఉత్తీర్ణత సాధించారు ఇందుకుగాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సీల్డ్ తో పాటు ప్రశంసా పత్రం, అబ్దుల్ కలాం ఆత్మకథ డైరీ తో పాటు 2000 రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా శ్రియా రెడ్డి నీ పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# జనంసాక్షి ఎడిటర్‌పై కేసు ఎత్తివేయాలి

## అదనపు డీజిపి, ఐజీలకు టీయుడబ్ల్యూజే వినతి

**జోగులాంబ గద్వాల, అక్షిత ప్రతినిధి :**

జోగులాంబ గద్వాల జిల్లా, పెద్దధన్వాడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్ప్రభావాలపై వరస కథనాలను ప్రచురించిన జనంసాక్షి పత్రిక ఎడిటర్ ఎం.ఎం.రహమాన్ పై రాజోలీ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. గురువారం నాడు టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం, అదనపు డీజిపి (శాంతి భద్రతలు) మహేష్ భగవత్, మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణలను కలిసి వినతి పత్రాలు అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాటాడుతూ, జనంసాక్షి పత్రిక ఎడిటర్ రహమాన్ గద్వాల జిల్లాకు చెందడంతో ఆ ప్రాంతంతో ఆయనకు అనుబంధం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత ఎనిమిది నెలలుగా ఆ ప్రాంత రైతులు చేస్తున్న పోరాటాల్ని జనంసాక్షి పత్రిక వరుస కథనాలు రాసిందని ఆయన తెలిపారు. పెద్దధన్వాడలో రైతులు ఆందోళన చేసిన రోజు అనగా జూన్ 4న, రహమాన్ హైదరాబాద్‌లోనే ఉన్నాడని, ఆ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఓ పరీక్షా కేంద్రంలో హిస్టరీ సబ్జెక్టు పరీక్షను కూడా రాశాడని విరాహత్ పేర్కొంటూ.. హాల్ టిక్కెట్ ను సాక్ష్యంగా చూపించారు. అంతేకాకుండా గతంలో పెద్దధన్వాడలో జరిగిన ప్రత్యక్ష ఆందోళనలలో ఏనాడూ రహమాన్ పాల్గొనలేదన్నారు. కేవలం అక్కడి రైతులు చేసిన ఆందోళనలకు సంబంధించి జనంసాక్షి పత్రిక నిత్యం కథనాలను ప్రచురించిందని, దీనిపై అక్కసు పెంచుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం, ఎడిటర్ రహమాన్‌ను ప్రధాన నిందితుల జాబితాలో చేర్చడం భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టులా ఒటిదిగా భావిస్తున్నామన్నారు. ఉద్దేశపూర్వకంగా ఫ్యాక్టరీ యాజమాన్యం ఏ2 నిందితుడిగా రహమాన్‌ను చేర్చడం విచారకరమన్నారు. జనంసాక్షి ఎడిటర్‌పై నమోద్కెన 30 సెక్షన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ జరపకుండా జనంసాక్షి ఎడిటర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసిన రాజోలి ఎస్సై జగదీశ్‌పై చర్యలు తీసుకోవాలని విరాహత్ అలీ డిమాండ్ చేసారు. పోలీసు ఉన్నతాధికారులను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజేశ్వరి, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

### విచారణకు ఆదేశాలు

టీయూడబ్ల్యూజే సమర్పించిన వినతిపత్రంపై అదనపు డీజిపి మహేష్ భగవత్, ఐజీ వి. సత్యనారాయణలు స్పందించారు. వెంటనే విచారణ జరిపించి తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని నీటమునిగిన ప్రాంతాలలో అధికారుల, నాయకుల సందర్శన..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజక వర్గంలోనీ హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్,మదీనగూడా ప్రభుత్వ పాఠశాలలో ప్రాంతం,దత్త సాయి కాలనీలో ఈరోజు ఉదయం కురిసిన భారీ వర్షానికి నీట మునిగినా ప్రాంతాలను జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ,డిసి మోహన్ రెడ్డి ,జిహెచ్ఎంసీ ఇంజినీరింగ్ ఎస్సీ శంకర్ నాయక్ ,డిఈ శ్రీదేవి,ఏఈ ప్రతాప్,అధికారులతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు.. ఆనంతరం చందానగర్ డివిజన్ పరిధిలోని విజేత బిల్డింగ్ సెల్లార్లో వర్షపు నీరు నిలిచిపోయిందని స్థానిక డివిజన్ నాయకులు తెలియజేయడంతో ముంపు ప్రాంతం,వరద ప్రభావిత విజేత బిల్డింగ్ సెల్లార్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,స్థానిక చందానగర్ నాయకులతో కలిసి పరిశీలించారు..ఈ సందర్భంగా సెల్లార్ల లో ఉన్న వర్షపు నీటిని పంపుల ద్వారా తోడి ప్రజలకు ఇబంధులు తలెత్తకుండా త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ అధ్యక్షులు అలీ,నియోజకవర్గ నాయకులు మిరియాల రాఘవరావు,ఊరిటీ వెంకట్ రావు,కట్ల శేఖర్ రెడ్డి,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్,సాయి గౌడ్,నర్సింగ్ రావు,గౌస్,హనీఫ్,నాగ మహేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



## రాంపూర్ గ్రామ యువత ఆదర్శం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు...

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

తల్లి తన రక్తాన్ని దార పోసి మనకు జన్మనిస్తే మనం రక్తాన్ని ఇచ్చి ఇతరులకు పునర్జన్మ ఇవ్వొచ్చని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా నంగునూర్ మండలం రాంపూర్ గ్రామలోని యువత రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి 20 మంది యువత ముందుకొచ్చారు. వారిని ఈ సందర్భంగా హరీష్ రావు అభినందింస్తు శుభాకాంక్షలు తెలిపారు.. రాంపూర్ యువత ను ఆదర్శం గా తీసుకోవాలని కోరారు, రక్త దానం ప్రాణ



దానమని, మరొకరికి ప్రాణ దానం చేసిన గొప్ప కార్యక్రమం రక్త దానమన్నారు.. 20 యూనిట్లు చేసిన రాంపూర్ యువత ను అభినందిస్తు వారికి సర్టిఫికెట్ లు అందజేశారు.